


నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

శుక్రవారం 5 సెప్టెంబర్ 2025 - పేజీలు 8





# శ్యామ్ గోబెల్స్ పబ్లిసిటీ..

పతాక శీర్షికన అబద్ధపు ప్రకటనలు సిగ్గుచేటు...

మోసపూరిత ప్రాపగాండతో నిరుద్యోగులకు బురిడీ..

దొంగ రాంకర్లను వెంటబెట్టుకొని హెూమ్ మినిస్టర్ అభినందిస్తున్నట్టు ఫోటోలా..?

ఏంటి నీ బరితెగింపు.. ఆధారపూరిత కథనాలతో నిజ స్వరూపాన్ని నిగ్గు తేలుస్తాం..

**ఏంటి నీ బరితెగింపు.. ఆధార పూరిత కథనాలతో మీ నిజస్వరూపాన్ని నిగ్గు తేలుస్తాం.. జస్ట్ వెయిట్..**

శ్యామ్ ఏంటి నీ బరితెగింపు. గోబెల్స్ ప్రచారంతో నిరుద్యోగులను మోసం చేయడమే కాకుండా హెూం మినిస్టర్ నే బురిడీ కొట్టిస్తావా..? ప్రభుత్వం తరపున డిఎస్సి కోచింగ్ కూడా అక్రమ మార్గంలో పొంది ఏ విధంగా దొంగ అడ్మిషన్లు చూపుతూ బిల్లులు పొందినది పొందుతున్నది, ఈ ప్రోగ్రాం లో ఫెయిల్ ఎలా ర్యాంకులు చూపుతున్నది ఈ వ్యవహారం అంతా ఆధారపూరితంగా మరో కథనంలో పాఠకుల ముందుకు తీసుకొస్తాం.

**ఏపీ క్రైమ్ మేజర్ న్యూస్**




శ్యామ్ కోచింగ్ సెంటర్ చేసుకుంటున్న గోబెల్స్ పబ్లిసిటీ వారి చౌకబారు తెలివితేటలను బహిర్గతం చేస్తోంది. రాష్ట్రంలో పేరెన్నికగన్న ఎన్నో అకాడమీలు కోచింగ్ సెంటర్లు ఉన్నాయి. అయితే వారెవ్వరికీ సాధ్యం కానట్టుగా శ్యామ్ ఇస్తున్న కనికట్టు కలరింగ్ చూస్తే ఎవరైనా ఔరా.అనాల్సిందే.




3 లో




## లాఠీ పదోన్నతి అధోగతిలో.. ప్రమోషన్ రాని సిఐలు

# విఆర్ఎస్ బాట??

**అనంతపురం క్రైమ్. మేజర్ న్యూస్ :** 1995 ,1996,బ్యాచుకు చెందిన సీఐ,డీఎస్పీగా ప్రమో షన్ రాకపోవడంతో 13 రోజుల క్రితం విఆర్ ఎస్ కు అప్లై చేసినట్టు సమాచారం. రెండు నెలల క్రితం కొత్తచెరువుకు వచ్చినప్పుడు నారా లోకేష్ వద్దకు వెళ్లి ఈ సీఐలు తమకు న్యాయం చేయాలని ప్రమోషన్లకు సహకరిం చాలని విజ్ఞప్తి చేశారు. నారా లోకేష్ పూర్తి స్థాయిలో విచారణ చేస్తానని చెప్పినట్లు సమాచారం. అందరికీ ప్రమోషన్లు వస్తున్నాయని తమకు మాత్రం ప్రమోషన్లు రాకపోవడంపై సిఐలు ఎన్నోసార్లు అధికారులకు రాజకీయ నాయకులకు విన్నవించినప్పటికీ ప్రమోషన్లు రాకపోవడంపై ఎన్నో సంవత్సరాలుగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ బ్యాచ్ లో ఉన్నవారు ఇద్దరు సిఐలు, రిటైర్ అయి కూడా కొన్ని నెలలు కావస్తుంది. ఈ బ్యాచ్ కి చెందిన ఒక సీఐ ఎంతోమంది అధికారుల వద్దకు రాజకీయ నాయకుల వద్దకు వెళ్లి మంత్రులతో మిగతా 3లో

## ఎన్ఐఆర్ఎఫ్‌లో విజ్ఞాన్స్ యూనివర్సిటీకి 70వ ర్యాంక్




**గుంటూరు,మేజర్ న్యూస్ :** కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ (ఎంహెచ్ఆర్‌డీ) గురువారం విడుదల చేసిన 2025వ సంవత్సరం ఉన్నతస్థాయి విద్యాసంస్థల ఎన్ఐఆర్ఎఫ్ (నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్) ర్యాంకులలో విజ్ఞాన్స్ యూనివర్సిటీకు జాతీయస్థాయిలో 70వ ర్యాంకు లభించిందని యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాల్లో విజ్ఞాన్స్ యూనివర్సిటీకు 70వ ర్యాంకు లభించిందన్నారు. అదే విధంగా ఇంజినీరింగ్ విభాగంలో కూడా 80వ ర్యాంకు సాధించినట్లు తెలియజేసారు. టీచింగ్ లెర్నింగ్ రిసోర్సెస్, రీసెర్చ్ అండ్ ప్రొఫెషనల్ ప్రాక్టీస్, గ్రాడ్యుయేషన్ ఔట్‌కమ్స్, ఔట్‌రీచ్ అండ్ ఇంక్లూజివిటీ, పీఆర్ పర్‌సెప్షన్ కేటగిరీల్లో విజ్ఞాన్స్ యూనివర్సిటీ పనితీరును కేంద్రం పరిశీలించి 100 పాయింట్ల స్కోర్ ప్రామాణికంగా ఈ ర్యాంకులను మిగతా 3వ పేజీలో





# మరణాలకు దారి తీసిన పరిస్థితుల్ని పరిశీలిస్తున్నాం

- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వెల్లడి
- తురకపాలెం లో రెండు నెలల్లో 20 మంది మృతి
- గ్రామంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు రూరల్ మండలం తురకపాలెంలో మరణాలకు దారితీసిన అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి కారణాల నమోదుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీర పాండియన్ తెలిపారు. గురువారం గుంటూరు రూరల్ మండలం తురకపాలెం గ్రామంలో గత రెండు నెలలలో 20 మరణాలకు దారితీసిన కారణాలను పరిశీలించడానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీర పాండియన్ జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ తో కలసి గ్రామంలో పర్యటించారు. తొలుత గ్రామంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ ను పరిశీలించి అక్కడ బాధితులకు అందిస్తున్న వైద్య సేవలను , పరీక్షల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీర పాండియన్ మీడియా వారితో మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని శాఖల నుండి మెకానిజంను ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా కలెక్టర్ అధ్వర్యంలో ప్రతి రోజు సమీక్షించడం జరుగుతుందన్నారు. ఇది ఒకే గ్రామంలో జరగడం వలన దినపత్రికలల్లో, టీవీ న్యూస్ ఛానెల్స్ లో ప్రసారం అవుతున్నందున ఇందుకు గల కారణాలను తెలుసుకోవడానికి నిపుణుల బృందాన్ని రెండు రోజుల క్రితం ఏర్పాటు చేయడం జరిగిందని , బృందం ప్రాథమిక నివేదిక ఇవ్వడం జరిగిందన్నారు. నివేదిక ప్రకారం నిర్ణయానికి రావడం సాధ్యపడదని, మెలైడియోసిస్ అని, ఆల్కహాల్ అని చెపుతున్నారని, రక్త నమూనాల పరీక్షల నివేదిక అనంతరం కారణాలను విశ్లేషించడం జరుగుతుందన్నారు. త్రాగుడు అలవాటు ఉన్నవారు 9మంది చనిపోయారని చెపుతున్నారని, కేవలం త్రాగుడు వలనే చనిపోయారని చెప్పడం సరికాదన్నారు. గ్రామం గురించి సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రసారం చేస్తున్నారని మహిళలుఆవేదన వ్యక్తం చేస్తున్నా రన్నారు. ఇప్పటి వరకు పరిస్తితి అదుపులోనే వుందని పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించడం జరుగుతున్నదన్నారు. 12 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరి నుండి బ్లడ్ , యూరిన్ శాంపిల్స్ తీసుకుని 45 పారామీటర్స్ క్రింద టెస్ట్ చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఎవరికైనా జ్వరం వుంటే బ్లడ్ కల్చర్ మిగతా 3వ పేజీలో

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన సదస్సు



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** మహిళ శిశు సంక్షేమ శాఖ ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ ఫిరంగిపురం వారి ఆధ్వర్యంలో మండల పరిధిలోని మార్నింగ్ స్టార్ కళాశాల లో మిషన్ శక్తి సంకల్ప అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను ఉద్దేశించి సిపిడిఓ ఎం అనురాధ మాట్లాడుతూ లింగసమానత్వం ప్రధాన మంత్రి కౌసల్ యోజన గురించి అవగాహన కల్పించారు. వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ శాంతి మాట్లాడుతూ జెండర్ సెన్సాటైజేషన్ హెల్ప్ లైన్ నంబర్లు పోస్ యాక్ట్ గురించి చెప్తూ సోషల్ మీడియా వేదికగ పోస్టు ఇంస్టాగ్రామ్ వాట్సాప్ లలో లలో పర్సనల్ ఫొటోలు షేర్ చేయవద్దని వీటివల్ల సైబర్ నేరగాళ్లు అనేక రకాలుగా ఇబ్బంది పెడతారని అందరూ జాగ్రత్తగా ఉండాలని ఏదైనా ఇబ్బందికి గురైతే హెల్ప్ లైన్ నెంబర్ కి కాల్ చెయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి , ఐసిడిఎస్ సూపర్వైజర్లు కళాశాల ప్రిన్సిపల్ హరిప్రసాద్ రెడ్డి ,అంగన్వాడీ కార్యకర్తలు, కళాశాల విద్యార్థులు హాజరు అయ్యారు .

# చంద్రబాబు నాయుడు కాలనీలో వైద్యశిబిరం




**తెనాలి, మేజర్ న్యూస్ :**

పట్టణంలోని చంద్రబాబు నాయుడు కాలనీలో పురపాల సంఘ ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో మున్సిపల్ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మొవ్వ యేసు బాబు, అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ రమేష్ బాబు పాల్గొని రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొని షుగర్ బీపీ మలేరియా టైఫాయిడ్ వంటి రక్త పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ మొవ్వ ఏసుబాబు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జలుబు దగ్గు జ్వరం వంటివి వచ్చినప్పుడు వెంటనే వైద్యం సంప్రదించాలని సూచించారు. అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ టైఫాయిడ్ మలేరియా డెంగ్యూ వంటి వ్యాధులు దోమల వల్ల వస్తాయి అని అందువలన ప్రజలు దోమలు కొట్టకుండా దోమతెరలు వాడాలని కోరారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సరోజిని, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం చీఫ్ విప్ జీవీ ప్రజాదర్బార్

**వినుకొండ మేజర్ న్యూస్ :**



వినుకొండ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికై శుక్రవారం ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయం లో 'ప్రజాదర్బార్' నిర్వహిస్తున్నట్లు కార్యాలయ వర్గాలు గురువారం ఒక ప్రకటనలో తెలిపాయి. ప్రజా దర్బార్ కు ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసన సభ్యులు జీవి ఆంజనేయులు ముఖ్య అతిధులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని వెల్లడించారు. ఈ సందర్భంగా సమస్యలు ఉన్నవారు నేరుగా చీఫ్ విప్ జీవి ని కలసి సమస్యలు వివరించవచ్చని ఆయన కార్యాలయం ప్రతినిధులు సూచించారు. వినుకొండ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని 5మండలాల నుంచి ప్రజలు ప్రజాదర్బార్ కు తరలివచ్చి ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరి వద్ద విజ్ఞాపన పత్రాలు చీఫ్ విప్ జీవి స్వయంగా స్వీకరించి సాధ్యమైనంత మేరకు తక్షణమే పరిష్కారాలు చూపిస్తారని పేర్కొన్నారు. మిగిలిన వాటికి వినతుల ద్వారా వచ్చే సమస్యలు ఇక్కడి నుంచే విభాగాల వారీగా విభజించి సంబంధిత శాఖలకు పంపి పరిష్కారానికి కృషి చేస్తారన్నారు.

# ఆర్.వి.ఆర్ & జె.సి.లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :**

ఉపాధ్యాయులు దేశ భవిష్యత్తుకు మార్గదర్శకులని, నవ సమాజ నిర్మాణానికి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ అందించిన సేవలు చిరస్మరణీయమని గుంటూరు ప్రభుత్వ మహిళా కళాశాల అధ్యాపకులు డా. గంటా శ్రీనివాసులు పేర్కొన్నారు. స్థానిక చౌడవరం లోని ఆర్. వి. ఆర్ & జె. సి. ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల5 న, భారతదేశ మాజీ రాష్ట్రపతి, భారత రత్న, డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ముందస్తుగా గురువారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలోని ఐ. ఎస్. టి. ఈ చాప్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సమాజంలో ఉత్తమ పౌరులుగా నిలబెట్టే శక్తి ఉపాధ్యాయులకే ఉందని ఆర్. వి. ఆర్ & జె. సి. ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులను జ్ఞానవంతులుగా తీర్చిదిద్దుతూ, దేశ పురోగతికి పాటుపడుతున్న గురువుల కృషి వెలకట్టలేనిదని కళాశాల సెక్రటరీ & కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్, కళాశాల అకడమిక్




అండ్ ఆర్ & డి డైరెక్టర్ డా. కె. రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ & అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్. వి. శ్రీనివాసరావు అధ్యాపక బృందానికి "టీచర్స్ డే" శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐ. ఎస్. టి. ఈ చాప్టర్ కన్వీనర్ డా: ఎమ్. విజయ, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# నరసరావుపేట నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణాలకు నిధులు ఇవ్వండి

## – రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రిని కలిసిన నరసరావుపేట ఎమ్మెల్యే

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట శాసన సభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆంధ్రప్రదేశ్ రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని అమరావతిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో గురువారం కలిశారు. ఈ సందర్భంగా, కోటప్పకొండ ఘాట్ రోడ్డు బలోపేతం, విస్తరణతో పాటు నియోజకవర్గంలోని ఇతర ప్రధాన జిల్లా రోడ్ల (ఎన్టీఆర్) మెరుగుదల కోసం నిధుల మంజూరు చేయాలని కోరారు కోటప్పకొండ ఘాట్ రోడ్డు బలోపేతం కోటప్పకొండలోని శ్రీ త్రికోటేశ్వర స్వామి ఆలయం ఆంధ్రప్రదేశ్‌లో ప్రముఖ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కేంద్రంగా విరాజిల్లుతోంది. ఏటా వేలాది మంది భక్తులు, ముఖ్యంగా మహా శివరాత్రి సమయంలో లక్షలాది యాత్రికులు ఈ ఆలయాన్ని దర్శిస్తారు. అయితే, కోటప్పకొండ డౌన్‌హిల్ నుండి టాప్ హిల్ వరకు 5 కి. మీ. పొడవునా ఉన్న ఘాట్ రోడ్డు ప్రస్తుతం కంకర కూడిన మధ్యంతర లేన్‌గా ఉంది. ఈ రోడ్డు నిటారుగా ఉన్న వంపులు, ఘాట్ విభాగాల కారణంగా భారీ వర్షాల సమయంలో తీవ్రంగా దెబ్బతింటోంది. తుఫాను నీరు వేగంగా ప్రవహించడం వల్ల కోతకు గురై, యాత్రికులు మరియు సాధారణ ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు, ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు, కోటప్పకొండ ఘాట్ రోడ్డును కి. మీ 0/0 నుండి 5 కి. మీ. వరకు సిమెంట్ కాంక్రీట్ (సిసి) రోడ్డుగా బలోపేతం చేయాలని ప్రతిపాదించారు. ఈ పనుల కోసం రూ. 180 లక్షలు మంజూరు చేయాలని మంత్రిని కోరారు. ఈ అభివృద్ధి పనులు యాత్రికులతో పాటు సాధారణ ప్రయాణికులకు కూడా గణనీయమైన ప్రయోజనం చేకూరుస్తాయని



ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు ఇతర రోడ్ల మెరుగుదల కోసం కోటప్పకొండ రోడ్డుతో పాటు, నరసరావు పేట నియోజకవర్గంలోని ఇతర ప్రధాన జిల్లా రోడ్ల మెరుగుదల కోసం కూడా ఎమ్మెల్యే నిధులు కోరారు. ఈ రోడ్లు దీర్ఘకాల వినియోగం వల్ల క్షీణించిన స్థితిలో ఉన్నాయి, దీని వల్ల ప్రజలు, వ్యవసాయ ఉత్పత్తులు, వస్తువుల కదలిక తీవ్రంగా దెబ్బతింటోంది. ఈ సమస్యలు సామాజిక–ఆర్థిక కార్యకలాపాలపై ప్రభావం చూపుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కింది రోడ్ల మెరుగుదల కోసం మొత్తం రూ. 500 లక్షలు మంజూరు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

విప్పర్లపల్లి – పాత మద్రాస్ రోడ్డు: కి. మీ 0/0 నుండి 4/4 వరకు మెరుగుదలల కోసం రూ. 200 లక్షలు అల్లూరి వారిపాలెం – అచ్చయ్యపాలెం రోడ్డు : కి. మీ 9/0 నుండి 19/2 వరకు మెరుగుదలల కోసం రూ. 250 లక్షలు మునామక (ఆర్ & బి) రోడ్డు: కి. మీ 0/0 నుండి 3/2 వం–కు మెరుగుదలల కోసం రూ. 50 లక్షలు మొత్తం రూ. 500 లక్షలతో ఈ రోడ్లను మెరుగుపరిచేందుకు తగిన పథకాల కింద పరిపాలనా అనుమతి ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు. ఈ పనులు ప్రాధాన్యతా ప్రాతిపదికన చేపట్టడం గ్రామీణ ఆంధ్రప్రదేశ్‌లో కనెక్టివిటీని మెరుగుపరచడంతో పాటు ప్రజల ఆకాంక్షలను తీర్చడంలో సహాయపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు మంత్రి హామీ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఈ విజ్ఞప్తులను సానుకూలంగా స్పందించి , రోడ్ల బలోపేతం మరియు మెరుగుదల పనుల కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ ప్రతిపాదనలు అమలైతే, నరసరావుపేట నియోజకవర్గంలోని యాత్రికులు, స్థానిక ప్రజలు మరియు వ్యాపారులకు గణనీయమైన ప్రయోజనం చేకూరనుంది.

# యూరియా నిల్వలను పరిశీలించిన యార్డ్ చైర్మన్ మధు యాదవ్, మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు

**మాచర్ల మేజర్ న్యూస్ :** మాచర్ల పట్టణంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున్ రావు, మరియు యార్డ్ చైర్మన్ మధు యాదవ్ యార్డ్ లోని గోడౌన్లలో గల యూరియా నిల్వలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మధు యాదవ్ మాట్లాడుతూ రైతులకు అందించడంలో అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని, కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. గత ఏడాది కంటే ఈ సంవత్సరం 40% శాతం అదనంగా మన రాష్ట్రానికి యూరియా నిల్వలు రావడం జరిగిందని, ఎక్కడా కూడా రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, కావలసినంత యూరియా అందుబాటులో ఉందని, ప్రతి గ్రామంలో కూడా రైతు భరోసా కేంద్రాల్లో కూడా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అన్ని గ్రామాలలో రైతులు రైతు భరోసా కేంద్రాలలో పంపిణీ నీ గమనించగలరు అని తెలిపారు. మన రాష్ట్రంలో యూరియా కొరత ఉంది అన్నట్లు వైసీపీ కుట్ర అని, తెలంగాణలో హడావుడి చేస్తున్నారని ఉద్దేశంతో తప్ప, మన ఏపీలో కూడా చేస్తున్నారని, వైసీపీ నాయకులు చేసే కుట్ర అని రైతులు గమనించగలరు అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కావలసినంత యూరియా ఉందని, ఈ గోడౌన్లలో యూరియా, బలం కట్టలు అందుబాటులో ఉన్నాయని, ప్రతిరోజు కూడా పంపిణీ చేయడం జరుగుతుందని, రైతు భరోసా కేంద్రాలలో పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు కూడా యూరియా బస్తాలను పరిశీలించి మాట్లాడుతూ, కొంతమంది ప్రతిపక్ష నాయకులు ఎరువుల కృత్రిమ కొరత సృష్టించి రైతులని తప్పుదారి పట్టించే విధంగా రాష్ట్రంలో మందు కట్టలు లేవని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఇప్పటికే మన రాష్ట్రంలో 98 వేల టన్నుల యూరియా అందుబాటులో ఉందని, మరో 30 వేల టన్నులు యూరియా మన రాష్ట్రానికి



రానున్నదని అన్నారు. రైతులకు యూరియా కట్టలకు గాని, డిఏపి కట్టలకు గాని ఎలాంటి ఇబ్బంది లేదని, సరైన సమయంలో వీరి అందరికీ అందుబాటులో ఉంచుతామన్నారు. ప్రతిపక్ష పార్టీల కుట్రలను నమ్మవద్దన్నారు. రాబోయే రోజుల్లో కూడా రైతులకు ఈ కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, రైతులకు యూరియా, ఎరువులు, యంత్ర పరికరాలు కూడా ప్రభుత్వం తక్కువ ధరకు అందిస్తుందన్నారు. రైతులు కూడా అవసరం మేరకు మాత్రమే యూరియా కట్టలు తీసుకెళ్లి మీ పొలాలకు వాడుకుంటే బాగుంటుందని, అలా కాకుండా అవసరం కంటే ఎక్కువ బస్తాలు నిల్వ పెట్టుకోవాల్సిన అవసరం లేదన్నారు. అలా చేయడం వల్ల ఎరువుల కృత్రిమ కొరత ఏర్పడుతుందని అలా చేయవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యార్డ్ చైర్మన్ మధు యాదవ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు, మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## నేటి మహిళల సాధికారతకు ఉపయోగపడే పీహెచ్‌డీ పట్టా

**గుంటూరు మేజర్ న్యూస్ :** పీహెచ్ డీ పొందిన అశోక్‌కు సన్మానించిన గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి అభినందనలు తెలిపారు. ఉద్యోగ బాధ్యతలతోపాటు విద్యా రంగానికి ఎంతోకొంత తన వంతు సాయ పడాలనే మంచి ఉద్దేశ్యంతో నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్ డీ పట్టా పొందిన తలకాయల అశోక్ కుమార్ ఎంతో మంది ఉద్యోగులకు ఆదర్శనీయమని గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి సెల్వరాజన్ తెలిపారు. పీహెచ్ డీ పట్టా పొందిన తలకాయల అశోక్ కుమార్ ఉద్యోగ బాధ్యతలతోపాటు విద్యా పరంగా అత్యున్నత స్థానాన్ని అధిరోహించటానికి డాక్టరేట్ చేయడం అభినందనీయమన్నారు. అంతేకాకుండా ఆయన ఎన్నుకున్న పీహెచ్ డీ అంశం మహిళలకు ఉపయోగపడే విధంగా ఉండటం మంచి పరిణామమన్నారు. నేటి తరం మహిళలు తమ కాళ్లపై నిలబడే విధంగా ఆంధ్రప్రదేశ్ జీవనోపాదులు, ఆర్థిక స్వావలంబన అనే అంశం తీసుకుని పీహెచ్ డీ పొందినట్లు తలకాయల అశోక్ కుమార్ కు అభినంధనలు తెలిపారు. అశోక్ పరిశోధనకు ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలోని వాణిజ్యం & మేనేజ్‌మెంట్ విభాగం లోని ప్రొ. కె. శారదాదేవి పర్యవేక్షణలో చేయడం జరిగింది.

# యూరియా అక్రమంగా తరలిస్తున్న ఇద్దరికి రిమాండ్



### పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు

**నరసరావు పేట మేజర్ న్యూస్ :** యూరియా అక్రమాలపై జిల్లా అధికార యంత్రాంగం కఠినంగా వ్యవహరిస్తోందని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు వెల్లడించారు. పొందుగల చెక్ పోస్టు వద్ద నిబంధనలకు విరుద్ధంగా యూరియాను తెలంగాణకు తరలిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేసి కోర్టులో ప్రవేశ పెట్టగా కోర్టు వారికి 14 రోజుల రిమాండ్ విధించిందని తెలిపారు. సెప్టెంబరు 02న పొందుగల చెక్ పోస్టు వద్ద మండల స్థాయి బృందం ఆకస్మిక తనిఖీలో 630 కేజీల యూరియాను తెలంగాణకు అక్రమంగా తరలిస్తూ నల్గొండ జిల్లా వాసులు పులి పిచ్చయ్య, బూక్య రవి అనే ఇద్దరు వ్యక్తులను పట్టుబడ్డారన్నారు. ఇద్దరికీ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించందన్నారు. ఎరువుల రవాణాకు వినియోగించిన వాహనాన్ని సీజ్ చేయడం జరిగిందన్నారు. ఎరువులకు సంబంధించిన అంశంలో అక్రమాలకు పాల్పడితే ఎకా చట్టం (నిత్యావసరాల చట్టం), ఇతర రాష్ట్రాలకు ఎరువుల తరలింపు నియంత్రణ ఆదేశం,1973 మరియు ఎరువుల నియంత్రణ ఆదేశం, 1985 ల ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. తమ వ్యక్తిగత వాహనాలను ఇతరులు ఎరువుల రవాణాకు వినియోగించకుండా జాగ్రత్త పడాలని పౌరులకు సూచించారు.

## లారీ పదోన్నతి అధోగతిలో..
# ప్రమోషన్ రాని సిఐలు విఆర్ఎస్ బాట??

▸▸ మొదటి పేజీ తరువాయి

ఎన్నోసార్లు చర్చించినప్పటికీ ప్రమోషన్ రాకపోవడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ 13 రోజుల క్రితం వీఆర్ఎస్ కు అప్లై చేసినట్లు సమాచారం. వీరే కాకుండా అనంతపురం జిల్లా వ్యాప్తంగా గత పది సంవత్సరాలుగా కానిస్టేబుళ్లు హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ల వరకు వచ్చి ప్రమోషన్లు ఆగిపోయిన పరిస్థితి. వీరితోపాటు ఉద్యోగాలు నిర్వహిస్తున్న కోస్తా ఆంధ్రాలో ఉన్నవారు మూడు ప్రమోషన్లు పొంది ఏఎస్ఐలుగా విధులు నిర్వహిస్తున్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు, హెూమ్ మినిస్టర్, డిజిపి, పక్క ప్రణాళిక తీసుకుని కసరత్తు చేస్తే తమకు ఇప్పుడున్న పరిస్థితులలో ప్రమోషన్లు విషయం చేయడం కష్టమైన పని కాదని వీరు, తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### మళ్లీ ప్యానెల్ ఇయర్ వచ్చేంతవరకు వేచి చూడాల్సిందేనా?

రాష్ట్రవ్యాప్తంగా కేవలం మాకు మాత్రమే ఐదు ప్రమోషన్లు రావాల్సి ఉంటే ఒక్క ప్రమోషన్ తోనే సరిపెట్టుకొని రిటైర్డ్ అయ్యే పరిస్థితికి తాము వచ్చామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఆగస్టు 31 తో ప్యానల్ ఇయర్ అయిపోయినదని ఇప్పుడు ఏం చేయలేని పరిస్థితి, మళ్లీ వచ్చే సంవత్సరం,ప్యానెల్ ఇయర్ వచ్చేంతవరకు వేచి చూడాల్సిందేనని తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా గతంలో స్పెషల్ బ్రాంచ్ కు ఎస్సీ ఎస్టీ డిఎస్పీలుగాను స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీలను మహిళా పోలీస్ స్టేషన్లకు డీఎస్పీలు ప్రమోషన్ల మీద వీరికి అవకాశాలు ఉండేవి. అయితే ఆ ప్రమోషన్లు పూర్తిస్థాయిలో నిలిపియడంతో డైరెక్ట్ గా ప్రమోషన్లు ఆపేశారు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఖాళీ పోస్టులు లేవని అందువల్ల ప్రమోషన్లు ఇవ్వడం కుదరదని వీరికి చెబుతూ ఉండడం పై ప్రతి సంవత్సరం వీరు ఎన్నిసార్లు అధికారులకు వెల్లడించినా ఎవరూ పట్టించుకోని పరిస్థితి, డిజిపి దొరవారు, ఇప్పటినుంచైనా కసరత్తు చేసి జనవరిలో ప్రమోషన్లు ఇచ్చే లాగా ఏర్పాటు చేస్తే తమకు కొంచమైనా ఉపశమనం ఉంటుందని వీరు చెప్పుకుంటున్న పరిస్థితి.

## శ్యామ్ గోబెల్స్ పబ్లిసిటీ

▸▸ మొదటి పేజీ తరువాయి

### అసలు విషయానికొస్తే.. :

ప్రభుత్వం ఇటీవల 6014 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ప్రకటిస్తే 4678 అంటే దాదాపు 80 శాతం పోస్టులు శ్యామ్ కోచింగ్ సెంటర్ కి వచ్చాయని పబ్లిసిటీ చేసుకోవడం దేనికి సంకేతం. ఇది ఎక్కడా సాధ్యమయ్యే పనేనా..? ఇంత బాహాటంగా మోసపూరిత ప్రకటనలు చేస్తూ నిరుద్యోగులను మోసం చేస్తున్నారని తోటి కోచింగ్ సెంటర్ అకాడమీలు, నిర్వాహకులు వాపోతున్నారు.

### ఆ మహిళ టాప్ ర్యాంకర్ ఎక్కడ చదివారు శ్యామ్..?

మహిళా టాప్ ర్యాంక్ విషయం గమనిస్తే ఈమె శ్యామ్ కోచింగ్ సెంటర్ లో కోచింగే తీసుకోలేదు. ఈమె స్వయంగా కృషి కోచింగ్ సెంటర్ లో కోచింగ్ తీసుకున్నది. ఈమెకు ఈమె పేరెంట్స్ కు డబ్బు ఆశ చూపి ఈ విజయం తన కోచింగ్ సెంటర్‌లో సాధించిందని నిరుద్యోగులను రాబట్టుకునేందుకు మోసపూరిత ప్రకటనలు చేస్తున్నారు. ఇవే కాదు ప్రతి జిల్లా ఫస్ట్ సాధించిన వారికి కూడా 50వేల రూపాయలు ఇచి ఇవి తమ క్లాసుల ద్వారా వచ్చిన ర్యాంకులు అని ప్రకటనలు ఇస్తున్నారు. ఇలాంటి వాటితో పాటు వీరి ఆఫ్లైన్, ఆన్లైన్ క్లాసులు విన్నా , పబ్లికేషన్స్ రూల్స్ పాటించకుండా ప్రింట్ చేస్తున్న దొంగ వ్యాపారం చేసే బుక్స్ చదివిన , ఉచిత పరీక్షలు రాసినా, పొరపాటున వీరు యాప్ డౌన్ లోడ్ చేసుకున్నా, ఇవేకాకుండా వారు యూట్యూబ్ లో ఉచిత డెమో క్లాసులు విన్నా కూడా మా వల్లే మీకు జాబ్ వచ్చిందని వారి విజయాలు వీరు ఖాతాలోకి వేసుకుంటున్న దౌర్భాగ్యపు సంఘటనలు కోకొల్లలు. నిజంగా వీరు నిర్వహించిన క్లాసులు ఎగ్జామ్స్ నుండి ప్రశ్నలు రాక వీరి దగ్గర కోచింగ్ తీసుకున్న అభ్యర్థులు లబోదిబో అంటున్న వీరు మాత్రం అబద్ధపు ప్రచారాలు ఘనంగా రెండు రాష్ట్రాలలో అన్ని రకాల మీడియాలో ఇస్తూ.. ముఖ్యంగా పతాక శీర్షికన మాయ ప్రకటనలతో ఈ రిజల్ట్స్ చూపి కొత్త అభ్యర్థులు వారి వద్ద కోచింగ్ తీసుకోవాలని గోబెల్స్ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు.

### దొంగ ర్యాంకర్లను వెంటబెట్టుకొని హెూమ్ మినిస్టర్ అభినందిస్తున్నట్లు ఫోటోలా..?

శ్యామ్ కోచింగ్ సెంటర్ తన గోబెల్స్ ప్రచారాన్ని ఏ స్థాయికి అయిన తీసుకెళ్ళేందుకు వెనకాడడం లేదు. దొంగ ర్యాంకర్లను వెంటబెట్టుకుని ఏకంగా హెూమ్ మినిస్టర్ అభినందిస్తున్నట్టు ఫోటోలు దిగడం వీరికే చెల్లిందని సహ కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు తూర్పారబడుతున్నారు. మరి హెూం శాఖ ఏం చేస్తోందో..?

## లింగవివక్ష తొలగాలి



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** లింగ వివక్ష తొలగాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ షేక్ పెద్ద ఇమాంబి కోరారు. గురువారం స్థానిక 4వఅంగన్వాడి సెంటర్లో లింగ వివక్షత పై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఆమె మాట్లాడుతూ బాలికలు ఉన్నత విద్య నేర్చుకుంటేనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు.వారి పట్ల వివక్ష ఉండరాదన్నారు. స్త్రీ, పురుషులు ఇద్దరూ సమానమే ఉన్నారు. ఆడపిలలకు ప్రాధాన్యత పాల్గొన్నారు. ప్రతి రంగంలో ఆడపిల్లలు ముందంజలో ఉండేవిధంగా మద్దతు ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు షేక్ ఖైరున్, షేక్ నజీరున్, జయలక్ష్మి, అంగన్వాడి టీచర్లు, తల్లులు పాల్గొన్నారు.

## ఎన్ఐఆర్ఎఫ్‌లో విజ్ఞాన్స్ యూనివర్సిటీకు 70వ ర్యాంక్

(మొదటి పేజీ తరువాయి)

కేటాయించిందన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీకు ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకు లభించడం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రైవేట్ ఏజెన్సీల నుంచి గ్రాంట్లు అందుతాయన్నారు. విజ్ఞాన్‌కు ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకు లభించడం వల్ల ప్రముఖ బహుళ జాతి కంపెనీలు వర్సిటీ విద్యార్థులకు ఎక్కువ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తాయన్నారు. విజ్ఞాన్ విశ్వవిద్యాలయం సమాజంలోని అన్ని రంగాల నుంచి వచ్చిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు విద్యార్థుల భవిష్యత్తు కోసం వినూత్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడం, పరిశోధనలను ప్రోత్సహించడం వల్లే జాతీయ స్థాయిలో మెరుగైన ర్యాంకును సాధించామన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఈ ర్యాంకును సాధించడానికి ముఖ్య కారణం వర్సిటీ ఫ్యాకల్టీ, రీసెర్చ్ స్కాలర్స్, స్టూడెంట్స్‌నేనని పేర్కొన్నారు. యూనివర్సిటీలో పరిశోధనలను ప్రోత్సహించడానికి దేశంలోని ప్రముఖ రీసెర్చ్ ఆర్గనైజేషన్ సంస్థలతో అవగాహన ఒప్పందాలను ఏర్పరుచుకున్నామన్నారు ఎన్ఐఆర్ఎఫ్‌లో ఉత్తమ ర్యాంకు సాధించడానికి కృషి చేసిన ఐక్యూఏసీ టీంను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, వైస్ చాన్సలర్, కల్నల్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు ప్రత్యేకంగా అభినందించారు.

# మరణాలకు దారి తీసిన పరిస్థితుల్ని పరిశీలిస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నామని , ఇప్పటి వరకు 32 మందికి బ్లడ్ కల్చర్ కి శాంపిల్స్ సేకరించడం జరిగిందన్నారు. జ్వరం వున్నవారు మెడికల్ క్యాంపుకు వచ్చి రక్త నమూనాలు అందించాలని , రాలేని వారు తెలియజేస్తే వైద్య బృందం ఇంటికి వెళ్ళి రక్త సేకరణ చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు కోసం 14 మందితో ల్యాబ్ టెక్నీషియన్స్ తో బృందాన్ని నియమించడం జరిగిందన్నారు. కల్చర్ టెస్ట్ రిపోర్ట్ కు 72 గంటలు పడుతుందన్నారు. రిపోర్ట్స్ వచ్చిన తరువాత ఎటువంటి యాక్షన్ ప్లాన్ రూపొందించాలో నిర్ణయం తీసుకొని పకడ్బంధీగా అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన పని లేదని జిల్లా కలెక్టర్ చెప్పినట్లు ప్రతి నెల సాధారణ డెత్ రేట్ వుందన్నారు. జూలై , ఆగష్టు మాసాలలో ఎక్కువ మంది చనిపోయినందున అందుకు గల కారణాలను విశ్లేషించడం జరుగుతున్నదన్నారు. రెండు మూడు రోజులలో కారణాలు తెలుసుకోవడం జరుగుతుందన్నారు. చనిపోయిన బాధిత కుటుంబ సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీర పాండియన్ బదులిస్తూ ప్రభుత్వం నుండి చనిపోయిన వారి మెడికల్ బిల్స్ తీసుకుని సీయంఆర్ఎఫ్ ద్వారా చెల్లించడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ మాట్లాడుతూ తురకపాలెం గ్రామంలో గత రెండు నెలలుగా మరణాలు ఎక్కువగా వున్నాయని , ప్రభుత్వం మెడికల్ టీం ను పంపి గ్రామంలో ఎంత మంది చనిపోయారు, ఏ వ్యాధి కారణంతో చనిపోయారు , ఏఏ ఆసుపత్రులలో చికిత్స తీసుకున్నారు తదితర అంశాలపై నివేదిక తీసుకోవడం జరిగిందన్నారు. జనాభా ప్రాతిపదికన సంభవించే సహజ మరణాల కన్నా జూలై, ఆగష్టు మాసాలలో ఎక్కువ మరణాలు సంభవించినందున ఇందుకు గల కారణాల అన్వేషణ కోసం జీజీహెచ్ , గుంటూరు మెడికల్ కళాశాల నుండి డాక్టర్స్ ను నియమించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 14 టీములను జనరల్ మెడిసిన్ , బయోకెమిస్ట్రీ, పాథాలజీ, మైక్రో బయోలాజీ , తదితర ఆరు విభాగాల నుండి బృందాలను నియమించడం జరిగిందన్నారు. వీరితో పాటు రెగ్యులర్ మెడికల్ స్టాఫ్, ఆశా వర్కర్లను కూడా నియమించడం జరిగిందన్నారు. ఈ టీములన్ని ఈ నెల రెండవ తేదీ నుండి గ్రామంలో ఇంటింటికి మరియు మెడికల్ క్యాంప్ వద్ద సర్వే చేపట్టడం జరుగుతున్నదన్నారు. గ్రామంలో 870 గృహాలు వున్నాయని , ఇప్పటి వరకు 400 గృహాలను సర్వే చేయడం జరిగిందని , మిగిలిన గృహాలను రెండు రోజులలో సర్వే పూర్తి చేయడం జరుగుతుందన్నారు. మరణాలు ఇక్కడే ఎక్కువగా ఎందుకు జరుగుతున్నాయో మల్టీ డిపార్ట్మెంట్ ఎనాలసిస్ చేపట్టడం జరుగుతున్నదన్నారు. వాటర్ శాంపిల్స్ టెస్టింగ్ కు ఇవ్వడం జరిగిందని, కెమికల్ ఎనాలసిస్ రిపోర్ట్ సాధారణంగానే వుందన్నారు. బ్యాక్టీరియ లాజికల్ రిపోర్ట్ అందవలసి వుందన్నారు. సాయిల్ టెస్ట్ కూడా చేపట్టడం జరిగిందన్నారు. మరణాలకు గల కారణాలు తెలియాలంటే మూడు రోజులు సమయం పడుతుందన్నారు. గ్రామంలో ఎవరికైతే జ్వరం వుంటుందో వారికి బ్లడ్ కల్చర్, యూరిన్ కల్చర్ పరీక్షలు నిర్వహించడం జారుగు తుందన్నారు. గ్రామంలో శానిటేషన్ పై యంపీడీఓ లు, డీపీఓ సిబ్బందితో ఏర్పాటు చేసిన టీములు గ్రామస్తులతో కలసి గ్రామంలోని డ్రైన్స్, ఖాళీ స్థలాలను శుభ్రం చేసేలా అవగాహన కల్పిస్తున్నా యన్నారు. గ్రామంలోని మహిళలు కొన్ని సమస్యలను తన దృష్టికి తీసుకురావడం జరిగిందని , వారు కోరిన విధంగానే బోరు వాటర్ బయటకు పంపకుండా గ్రామంలోనే వినియోగించేలా చూడాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. అదే విధంగా బెల్ట్ షాప్ లపై ఎక్సైజ్ , పోలీసు శాఖ వారిని అప్రమత్తం చేయడం జరుగుతుందని , నిబంధనలకు విరుద్దంగా వ్యహరించే వారిపై కేసులు నమోదు చేయడం జారుగుతుందన్నారు. మూఢనమ్మకాలపై ప్రజల్లో వున్న భయాలను పోగొట్టేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. క్వారీ నుండి ఏర్పడే పొల్యూషన్ ను అధ్యయనం చేయడానికి టీమును ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. చనిపోయిన వారికి సంబంధించి మెడికల్ బిల్స్ చెల్లింపుకు సీయంఆర్ఎఫ్‌కు పంపడం జరుగుతుందన్నారు. సోషల్ మీడియా, పత్రికలలో ప్రజలను భయాందోళనకు గురి చేసే విధంగా నిరాధార వార్తలు వ్యాప్తి చేయకుండా వుండాలని కోరుతున్నానన్నారు. ఈ పర్యటన కార్యక్రమంలో ఆర్ డి ఓ కె.శ్రీనివాస రావు, జెడ్ పీ సీఈఓ జ్యోతిబసు, డియం అండ్ హెచ్ ఓ డా. విజయలక్ష్మి , జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా. శ్రావణ్ బాబు, డిపిఓ నాగసాయి కుమార్, గుంటూరు పశ్చిమ మండల తహశీల్దార్ వెంకటేశ్వర్లు గ్రౌండ్ వాటర్, మెడికల్, పంచాయితీ శాఖ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పఠన శక్తిని పెంపొందించుకోవాలి

**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదివే అలవాటు చేసుకోవాలని పెదకూరపాడు గ్రంథాలయ అధికారి ఎండి ఆలీ కోరారు. గురువారం ఆయన గ్రంథాలయ అధికారిగా బాధ్యతలు చేపట్టారు.గతంలో పనిచేసిన వాణి రిటైర్డ్ అయ్యారు.ఆయన మాట్లాడుతూ పఠన శక్తిని పెంపొందించుకోవాలన్నారు. గ్రంథాలయాల్లో సామాజిక, సాహిత్య, అభ్యుదయ, రాజ్యాంగ సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. వాటిని పెదకూరపాడు పరిసర గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఉమేశ్ చంద్ర సేవలు మరువలేనివి



**తెనాలి, మేజర్ న్యూస్ :** ప్రజా సేవలో ఉమేష్ చంద్ర చూపిన తెగువ ఎనలేనిదని రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. దివంగత ఐపీఎస్ అధికారి చదలవాడ ఉమేష్ చంద్ర 26 వ వర్ధంతి గురువారం నిర్వహించారు. చెంచుపేటలోని ఉమేష్ చంద్ర కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన వర్ధంతి సభలో మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ పోలీసుల మదిలో అణువణువునా ఉమేష్ చంద్ర ధైర్యం నింపారన్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేశారన్నారు. నేటి యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్ళాలని సూచించారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ శాంతి భద్రతలను కాపాడడం ద్వారా సమాజాన్ని అభివృద్ధి వైపు నడిపించవచ్చునని నమ్మిన మహనీయుడు ఉమేష్ చంద్ర అని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నక్సల్స్ అణచివేతకు ఆయన కనపర్చిన ధైర్యసాహసాలు కనబర్చి పోలీసులలో స్ఫూర్తి నింపారని అన్నారు. ఆయన అందించిన సేవలు మరువలేనివన్నారు. ఆయన కుటుంబ సభ్యులు ఆయన అడుగుజాడల్లో ప్రజాసేవకు అంకితం అవ్వడం గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ ఉమేష్ చంద్ర సతీమణి చదలవాడ నాగరాణి, కుటుంబ సభ్యులు, సబ్ కలెక్టర్ సంజనా సింహ, తెనాలి డీఎస్పీ బి జనార్ధనరావు, పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బంది, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యోగి కుటుంబానికి చేయూత

**– రూ. లక్ష ఆర్థిక సహాయం అందజేత**
**– సమాచార శాఖ కమిషనర్ దాతృత్వం**



**మంగళగిరి, మేజర్ న్యూస్ :**

ఎన్ని కోట్ల ఆస్తులు ఉన్నా, సహాయం చేసే గుణం ఉండటమే అన్నింటికీ మించిన ఆస్తి అన్న చందాన సమాచార శాఖ కమిషనర్ చావలి సునీల్ దాతృత్వాన్ని మరో సారి చాటుకున్నారు. సమాచార శాఖ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగి చనిపోగా, సదరు ఉద్యోగి కుటుంబ దీనస్థితిని గమనించిన సమాచార కమిషనర్ స్పందించి తన నెలవారి జీతం నుంచి రూ. లక్ష ఆర్థిక సహాయంగా అందజేశారు. వివరాల్లోకి వెళితే... అంబేద్కర్ కోనసీమ జిల్లా, పుల్లేటికూరు గ్రామానికి చెందిన బీరా రాముడు, సత్యవతి దంపతుల ఏకైక కుమారుడు బి. ధనరాజ్ మంగళగిరి మండలం చినకాకాని పరిధి జాతీయ రహదారి వెంబడి గల కార్యాలయంలో సబార్డినేట్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ నేపథ్యంలో గత ఏడాది నవంబర్ 20వ తేదీన గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందాడు. ఇతనికి 11 మే 2024 న శృతితో వివాహం జరిగింది. ధనరాజ్ అకాల మరణ సమాయానికి అతని భార్య నాలుగు నెలల గర్భవతిగా ఉంది. అయితే ధనరాజ్ మరణించిన నాటి నుంచి వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతోంది. ఈ విషయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషనర్ చావలి సునీల్ దృష్టికి రావడంతో ధనరాజ్ కుటుంబ సభ్యులను తన ఛాంబర్‌కు పిలిపించారు. మీడియా సమక్షంలో ధనరాజ్ కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థికసాయం అందజేశారు. భవిష్యత్తులో ఆ కుటుంబానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని కమీషనర్ చావలి సునీల్ హామీ ఇచ్చారు. రోడ్డు ప్రమాదంలో తనవద్ద పని చేసే డ్రైవర్ మృతి చెందగా కొద్ది నెలల క్రితం ఆ డ్రైవర్ కుటుంబానికి చావలి సునీల్ రూ. 4 లక్షలు సేకరించి ఆ నగదును బాధితుని కుటుంబ సభ్యులకు అందజేశారు. అదే తరహాలో ప్రస్తుతం మరో ఉద్యోగి కుటుంబానికి సాయం అందించి ఆదుకొని అండగా నిలిచారు.

# గణేశుని ఉత్సవాలు మత సామరస్యానికి ప్రతీక

**– 3 వేల మంది భక్తులకు అన్న వితరణ**
**– తెలుగుదేశం పార్టీ యువ నాయకులు జల్ది అనిల్ కుమార్**





**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** గణేశుని ఉత్సవాలు మత సామరస్యానికి ప్రతీక అని ప్రతి ఒక్కరూ సంతోషంగా నిర్వహించుకోవాలని తెలుగుదేశం పార్టీ యువ నాయకులు జల్ది అనిల్ కుమార్, అభయ్ ఫౌండేషన్ చైర్మన్ బండి శివ లు పేర్కొన్నారు. స్థానిక అరండల్ పేట 6/3 వ లైన్ లో విఘ్నేశ్వర ఫ్రెండ్ సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో 19 వ వినాయక చవితి వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా 3 వేల మంది భక్తులకు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు జల్దీ అనిల్ కుమార్ మరియు విఘ్నేశ్వర ఫ్రెండ్ సర్కిల్ కమిటీ సభ్యులు సహాయసహకారాలతో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా జల్ది అనిల్ కుమార్ మాట్లాడుతూ అన్ని దానాలలో కన్నా అన్నదానం గొప్పదని, ప్రతి ఒక్కరూ సహాయం చేయటం అలవర్చుకోవాలన్నారు. వినాయక విగ్రహాల ఏర్పాటు ద్వారా ఐక్యమత్యం పెరుగుతుందని, ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు సర్వజనావళి పై ఉండాలన్నారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో సర్వ విఘ్నాలు తొలగిపోయి అందరూ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ అందించడం ద్వారా ప్రతి ఒక్కరూ తెలుగుదేశం ప్రభుత్వానికి ధన్యవాదాలు చెబుతున్నారని తెలుగుదేశం పార్టీ యువ నాయకులు జల్దీ అనిల్ కుమార్ అన్నారు. వినాయక నిమజ్జనం సమయంలో ఎంతో సమయమనంతో వ్యవహరించాలని, యువత క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. అప్పుడే సంబరాలను ఆనందంగా నిర్వహించుకోగలుగుతారని చెప్పారు. అభయ్ ఫౌండేషన్ చైర్మన్ బండి శివ మాట్లాడుతూ క్రతువులు, పూజల్లో ప్రధముడైన గణనాధుని స్మరించినంతనే సకల విఘ్నాలు తొలగిపోతాయని బుద్ధికి, జ్ఞానానికి ఆధ్యుడైన ఆది గణపతిని మంచి మనసుతో ఆరాధించి తలపెట్టే పనులు నిర్విఘ్నం చేసుకోవాలని కోరారు. విఘ్నేశ్వర్ ఫ్రెండ్ సర్కిల్ లడ్డువేలం పాటతో పాటు అంగరంగ వైభవంగా గణపతి నిమజ్జనం నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విగ్నేశ్వర్ ఫ్రెండ్ సర్కిల్ సుభాని, బాబు, సాదిక్, నాగరాజు, తరుణ్, చైతన్య, చరణ్, సాహెబ్ సోమయాజులు మౌళి తదితరులు పాల్గొన్నారు.

# తురకపాలెంలో ఎమ్మెల్యే బూర్ల పర్యటన



**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :**

గుంటూరు రూరల్ మండలం తురకపాలెం లో వరుస మరణాల నేపథ్యంలో ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు గురువారం గ్రామంలో పర్యటించారు. గ్రామంలో సుమారు 30 మంది వరకు అకాల మరణం చెందారు. ఎమ్మెల్యే బూర్ల రామంజనేయులు మాట్లాడుతూ..గత వైసీపీ అరాచక పాలన మూలంగానే గ్రామంలో మరణమృదంగం వాటిల్లింది. మా పార్టీ కార్యకర్త చనిపోతే పరమర్శించాను. ఆ వ్యక్తి నాసిరకం మందు తాగి చనిపోయాడు అని వైద్యులు చెప్పారు. వారం రోజులుగా అన్ని కోణాల్లో మరణాల పై ప్రభుత్వ వైద్యులు పరీక్షలు చేస్తున్నారు. రక్త పరీక్ష నమూనాల వివరాలు రేపు వస్తాయి. ముఖ్యంగా మంచినీటి వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. ప్రయివేటు బోర్లు 4 మా ఆధీనంలోకి తీసుకొని వాటి నుండి సురక్షిత నీరును అందరికి అందిస్తాం. వైసీపీ పాలనలో పంచాయతీ నిధులు మంజూరు చేయకపోవడంతో శానిటేషన్ చిన్నాభిన్నం అయ్యి అధ్వానంగా మారిపోయింది. గ్రామాల్లో మూఢనమ్మకాలు ఇంకా ప్రజల్లో ఉన్నాయి. బొడ్డు రాయి వల్లనే మరణాలు జరుగుతున్నాయి అని చెప్పారు. గ్రామంలో ఉన్న బెల్ట్ షాప్‌లు ఈ రోజు నుండి తొలగిస్తున్నాం. గత వైసీపీ పాలనలో అమ్మిన మద్యం త్రాగడం వల్ల దీర్ఘకాలిక రోగులు చాలా ఇబ్బందులు పడ్డారనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇన్ని మరణాలు జరిగిన డీఎంహెచ్ఓ నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై ఎమ్మెల్యే బూర్ల ఆవేదన వ్యక్తంచేశారు. వైద్య శాఖ మొదటిలోనే గుర్తిస్తే ఇన్ని మరణాలు జరిగి ఉండేవి కావు.. గత మూడు నెలలుగా గ్రామంలో జరిగిన సంఘటనలే మరణ మృదంగం మోగించాయి. వారానికి ఒకరోజు వచ్చి మీతో సమీక్షలు నిర్వహిస్తాను. కుటుంబంలో మగవారు మద్యం త్రాగడంపై మహిళలు కట్టుబాటును పెట్టుకోవాలి.. మన గ్రామం పై ఎలాంటి దుష్టశక్తులు లేవు ధైర్యంతో ముందుకు వెళదాము, నేను మీ అందరికి అండగా ఉంటాను. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# ముందస్తు గురుపూజోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి పల్నాడు జిల్లా అధ్యక్షులు ఏలూరు శశి కుమార్



**రెంటచింతల మేజర్ న్యూస్ :**

గురువారం స్థానిక వివేక పబ్లిక్ స్కూల్ చైర్మన్ కృష్ణారెడ్డి ఆహ్వానం మేరకు పాఠశాల నందు నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొని మెగాడీఎస్సీలో ప్రభుత్వ ఉద్యోగం సాధించిన నూతన అధ్యాపకులను సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజాన్ని తీర్చిదిద్దటంలో గురువుల పాత్ర ప్రశంసించదగ్గదని పేర్కొన్నారు ప్రధాని నరేంద్ర మోడీ గారు సూచించినటువంటి వికసత్ భారత్ 2047 నిర్మాణంలో ఉపాధ్యాయులు పాత్ర కీలకమైనదని భవిషత్ భారతిని నిర్మించే విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులు మార్గదర్శక ఉండాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్ పుల్లారెడ్డి ఇన్చార్జి నాసరయ్య జి యువ నాయకులు రాజశేఖర్ రెడ్డి సీనియర్ నాయకులు పాశం మట్టారెడ్డి గంగిశెట్టి నాసరయ్య వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఈశ్వర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు





**నరసరావు పేట రూరల్ మేజర్ న్యూస్ :**

స్థానిక కేసానుపల్లిలోని ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా మొదటి సంవత్సరపు (2025–2026) ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. జి నాగమల్లేశ్వర రావు తెలియచేశారు ఈ ఫ్రెషర్స్ డే వేడుకలకు ముఖ్య అతిధులుగా లియో గ్లోబల్ ఓవర్సీస్ చీఫ్ రిలేషన్. షిప్ మేనేజర్ గోగినేని అభి సీనియర్ ఇంజినీర్, డిజైన్ మోస్ చిప్ టెక్నాలజీస్ హైదరాబాదు మరియు ఈశ్వర్ కళాశాల పూర్వపు అల్యూమిని బ్యాచ్ అయిన తిరుమలశెట్టి అనిల్ విచ్చేసి ప్రతి విధ్యార్థి కళాశాలలో చేరిన ప్రారంభ దశలోనే ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకుని వాటిని సాధించే వరకు అహర్నిశలు శ్రమించాలన్నారు తల్లితండ్రులు మీ పైన ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుని, మంచిగా విద్యనభ్యసిస్తూ తమ కళాశాలకు మరియు మీ తల్లితండ్రులకు మంచి పేరును తీసుకురావాలని కళాశాల ప్రిన్సిపల్ కళాశాల ప్రిన్సిపల్ డా. జి నాగమల్లేశ్వర రావు తెలిపారు ఉన్నత విలువలతో కొనసాగుతున్న తమ కళాశాలలో చేరిన మీరు, జీవితంలో గొప్ప స్థాయికి చేరుకునేలా మా ఈశ్వర్ ఇంజనీరింగ్ మిమ్మల్ని తీర్చిదిద్దుతుందని కళాశాల ఎమ్.డి డా. షేక్ మస్తాన్ షరీఫ్ తెలిపారు మరియు కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ షేక్. కరీం మోహిద్దీన్ తెలియజేశారు డిప్లొమా మొదటి సంవత్సరపు ఫ్రెషర్స్ డే వేడుకను పురస్కరించుకుని ముఖ్య అతిదులచే కళాశాల నందు ఓవర్సీస్ స్టడీ గైడెన్స్ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. డిప్లొమా విధ్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. జి. నాగమల్లేశ్వర రావు, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంటు షేక్.కరీమ్ మొహిద్దీన్ మేనేజింగ్ డైరెక్టర్ షేక్.మస్తాన్ షరీఫ్ కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షేక్. నజీమా డిప్లొమా ప్రిన్సిపల్ డా. వి. ప్రవీణ్ కళాశాల ఉపాధ్యాయులు మరియు విధ్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించండి

**– వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లికార్జున రెడ్డి**



**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకాని గ్రామపంచాయతీ పరిధిలో నెలకొని ఉన్న ప్రజా సమస్యలను పెదకాకాని గ్రామపంచాయతీ వారు స్పందించి వెంటనే పరిష్కరించాలని పెదకాకాని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లికార్జున్ రెడ్డి డిమాండ్ చేశారు ఈ సందర్భంగా పెదకాకాని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మంచినీటి చెరువునకు మరియు మురుగునీరు చెరువునకు మధ్యలో గల కట్ట తెగినందున మంచినీటి చెరువులో మురుగునీరు చేరి నీరు మొత్తము కలుషితమయ్యాయని కావున మంచినీటి చెరువులో ఉన్న నీటిని తొలగించి చెరువును ఎండబెట్టి తరువాత మంచినీటి చెరువును నింపాలని పేర్కొన్నారు గత రెండు, మూడు నెలల నుండి గ్రామంలో మంచినీరు సరిగా రావడం లేదు మరియు మురుగునీరు వస్తున్నందువలన గ్రామ ప్రజలు అనారోగ్యానికి భారిన పడుతున్నారని పంచాయతీ వారు స్పందించి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని కోరారు మంచినీటి చెరువునకు మరియు మురుగునీరు చెరువునకు మధ్య ఇటీవల కురిసిన భారీ వర్షములకు రెండు పర్యాయములు కట్ట తెగినందున తెగిన కట్టకు త్వరితగతిన మరమ్మత్తుల పనులను చేయించి మళ్లీ ఇలాంటి ఇబ్బందులు రాకుండా శాశ్వత పరిష్కారము దిశగా మరమ్మత్తుల పనులను చేపట్టాలని కోరారు మంచినీటి చెరువులో చేపలు పట్టడంతో మంచినీరు కలుషితము అయ్యి దుర్వాసన వస్తుందని దానిపై స్పందించి పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు పెదకాకాని సెంటర్లోని అండర్ పాస్ క్రింద వ్యాపారములు నిర్వహించుట వలన ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందని మరియు సదరు చిరు వ్యాపారులు మైకులు పెట్టి వ్యాపారాలు నిర్వహించుటవలన అటుగా పోవు పాదచారులు మరియు వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు పాతూరులోని బొడ్డురాయి సెంటర్ నందు రోడ్డుకు ఇరు వైపుల హొటల్స్ ఉండటంతో వాహనదారులు వాహనాలను రోడు పైన నిలుపుచున్నారు. వాహనములు రోడ్డుపై ఉంచడంతో గ్రామ ప్రజలు ట్రాఫిక్ తో ఇబ్బంది పడుతున్నారని ఈ సమస్యనుంటిని తక్షణం స్పందించి పరిష్కరించాలని పెదకాకాని పంచాయతీ కార్యదర్శి కి ఈ మేరకు వినతిపత్రాన్ని సమర్పించారు కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకర కృష్ణారెడ్డి పెండెం విజయబాబు పాగోలు శ్రీనివాసరావు షేక్ నజీర్ అహ్మద్ అంజిబాబు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పట్టాభిపురం మున్సిపల్ హై స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ గుమ్మడి సుశీల మాధవికి రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



**గుంటూరు, విద్య మేజర్ న్యూస్ :** గుంటూరు పట్టాభిపురం మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ నందు ఫిజికల్ డైరెక్టర్ స్కూల్ అసిస్టెంట్ గా విధినిర్వహణ చేస్తున్న గుమ్మడి సుశీల మాధవి రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. సెప్టెంబర్ 5న రాష్ట్రస్థాయి టీచర్స్ డే వేడుకలు విజయవాడలో జరగనున్న నేపథ్యంలో ఆమె రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ఉత్తమ రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ అవార్డును స్వీకరించనున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత గుమ్మడి. సుశీల మాధవి మాట్లాడుతూ ఒక ఫిజికల్ డైరెక్టర్ స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయ విధులలో భాగంగా విద్యార్థులను అత్యుత్తమ క్రమశిక్షణతో జిల్లా రాష్ట్రస్థాయి ఆటల పోటీలలోనే కాకుండా ఎన్సిసి క్యాంపులలో విద్యార్థులను పాలి భాగస్తులను చేశానన్నారు. జిల్లా రాష్ట్రస్థాయి వివిధ ఆటల క్రీడల పోటీలలో విద్యార్థులు పాల్గొనేటట్లు చేయడమే కాకుండా ఆయా విద్యార్థుల్లో విజేతలుగా చేయటం నా వృత్తికి ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. ఎస్ కే బి ఎం సి హైస్కూల్లో, ఒక వెయ్యి వందమందికి, ఎస్.కె బి పి ఎం సి పాఠశాలలో 680 మందికి, ఎస్ కే ఎస్ స్కూల్లో 380 మందికి సింగిల్ పీఈటీగా ఎన్సిసి ఆఫీసర్గా ఉండి అంకితభావంతో పని చేశానన్నారు. వివిధ మున్సిపల్ హైస్కూల్లో 22 సంవత్సరాలుగా ఎన్సిసి ఆఫీసర్గా నిస్వార్థ సేవలను అందించానని దాని ప్రతిఫలంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక చేయటం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. మా నాన్న కూడా విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్ అని ఒక రకంగా చెప్పాలంటే మా కుటుంబమే టీచర్ల కుటుంబమని అవార్డు గ్రహీత గుమ్మడి సుశీల మాధవి వివరించారు.

# గంజాయి, మాదకద్రవ్యాల సరఫరా నెట్ వర్క్ ఆర్థికమూలాలు ఛేదించి ఉక్కుపాదం మోపండి

**– సమాచార విశ్లేషణకు డ్యాష్ బోర్డు రూపొందించండి – గంజాయి వినియోగం దుష్పరిణామాలపై విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు**

**– అడిక్షన్ కేంద్రాల నిర్వహణకు కార్యాచరణ రూపొందించండి – గంజాయి, డ్రగ్స్ నియంత్రణపై ఉండవల్లి నివాసంలో మంత్రివర్గ ఉపసంఘం సమావేశం**







**మంగళగిరి, మేజర్ న్యూస్ :** గంజాయి, మాదకద్రవ్యాల సరఫరా నెట్ వర్క్ ఆర్థికమూలాలు ఛేదించి వారిపై ఉక్కుపాదం మోపాలని గంజాయి, డ్రగ్స్ నియంత్రణ కోసం ఏర్పాటుచేసిన మంత్రివర్గ ఉపసంఘం అధికారులను ఆదేశించింది. రాష్ట్రంలో గంజాయి సాగు, డ్రగ్స్ వంటి ఇతర మాదకద్రవ్యాల నియంత్రణపై హెూంమంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన ఉండవల్లి నివాసంలో మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. ఈ భేటీకి ఈగల్ టీం సభ్యులు, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు ఇప్పటివరకు చేపట్టిన చర్యలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్రంలో గంజాయి సాగు విస్తీర్ణం తగ్గుదలపై మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు ఆరా తీశారు. సరిహద్దు రాష్ట్రాల్లో గంజాయి సాగు నియంత్రణకు ఆయా రాష్ట్రాలతో సమన్వయం చేసుకుని గంజాయి సాగు, రవాణాను అరికట్టాలని మంత్రివర్గ ఉపసంఘం ఆదేశించింది. కొండ ప్రాంతాల్లో గంజాయి సాగు నియంత్రణకు శాటిలైట్ చిత్రాలు, డ్రోన్ సాయంతో తీసిన ఛాయాచిత్రాలు, వీడియోలను ఏఐ ద్వారా విశ్లేషించాలని ఉపసంఘం సభ్యులు సూచించారు. గంజాయి, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అన్ని విద్యాసంస్థల్లో నెలలో ఒక శనివారం ఈగల్ క్లబ్స్ ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. గంజాయి, మాదక ద్రవ్యాల సరఫరా నెట్ వర్క్ ఆర్థిక మూలాలను ఛేదించి.. అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలని, కేసుల విషయంలో త్వరితగతిన ఛార్జిషీట్లు వేసి వారికి శిక్షలు పడేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గంజాయి, మాదక ద్రవ్యాల వినియోగ ప్రాంతాలను హాట్ స్పాట్ లుగా గుర్తించి.. క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి విలువైన సమాచారాన్ని రాబట్టాలని సూచించారు.

**సమాచార విశ్లేషణకు డ్యాష్ బోర్డు రూపొందించండి :**

గంజాయి సాగు కోసం అమాయక గిరిజనులను పావులుగా వినియోగిస్తున్నారని, అనర్థాలపై ఐటీడీఏలు, గిరిజన సంక్షేమ శాఖ ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని మంత్రివర్గ ఉపసంఘం ఆదేశించింది. గంజాయి, మాదక ద్రవ్యాలకు సంబంధించి క్షేత్రస్థాయి సమాచారం, కేసుల పురోగతి, నిఘా విభాగం సమాచారం, శాటిలైట్, డ్రోన్ చిత్రాల విశ్లేషణకు ఆర్టీజీఎస్ ద్వారా డ్యాష్ బోర్డ్ రూపొందించాలని ఉపసంఘం సభ్యులు ఆదేశించారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు ఇతర రాష్ట్రాల్లో అవలంబిస్తున్న ఉత్తమ విధానాలను అధ్యయనం చేయాలి. గంజాయి, మాదక ద్రవ్యాల మత్తుకు బానిసలైన వారిని అందులో నుంచి బయటపడేసేందుకు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో డి–అడిక్షన్ కేంద్రాల నిర్వహణకు కార్యాచరణ రూపొందించి మెరుగైన రీతిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెూంమంత్రి వంగలపూడి అనితతో పాటు మంత్రులు నారా లోకేష్, కొల్లు రవీంద్ర, సత్యకుమార్ యాదవ్, గుమ్మడి సంధ్యారాణి, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఈగల్ ఐజీ ఆకే రవికృష్ణ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రూ.10 లక్షలతో లక్ష్మీగణపతి అలంకారం



**మంగళగిరి, మేజర్ న్యూస్ :**

మంగళగిరి – తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి నవులూరు బత్తుల వారి వీధిలో వినాయక చవితిని పురస్కరించుకొని బాల గణపతి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడిని బుధవారం రాత్రి రూ.10 లక్షల 116 రూపాయల కరెన్సీ నోట్లతో లక్ష్మీ గణపతిగా అలంకరించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 1500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కరెన్సీ నోట్లతో అలంకరించిన బాలగణపతిని దర్శించుకొని అనంతరం అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా యూత్ ప్రతినిధులు మాట్లాడుతూ అన్నదానంకు రెండు క్వింటాళ్ల బియ్యం అందజేసిన రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్, సహకరించిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ ప్రతినిధులు తాడిబోయిన సాయి, వెంకట్, గోపి, నాగబాబు, బత్తుల శివకృష్ణ, గోపి, తోట వంశీ, సారమేకల గంగాధరరావు, పల్లా బాలాజీ, గణేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల ఆరవ తేదీన జరిగే చలో విజయవాడను జయప్రదం చేయాలి



**మంగళగిరి, మేజర్ న్యూస్ :**

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళగిరి టిప్పర్ల బజార్లో గురువారం చలో విజయవాడ పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ సమీర్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ సెప్టెంబర్ ఆరో తేదీన చలో విజయవాడ సందర్భంగా మహా ధర్నా జరుగుతుందని ఈ ధర్నాలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. పాఠశాల, జూనియర్ కళాశాలల్లో విద్యార్థి సంఘాలకు అనుమతులు రద్దు చేసే ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలి, పెండింగ్లో ఉన్న రూ. 6,400 కోట్ల ఫీజురీయింబర్స్మెంట్ విడుదల చేయాలి,జిఓ నెం:77ను రద్దుచేసి పిజి విద్యార్థులందరికి ఫీజురీయింబర్స్మెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. హాస్టల్ విద్యార్థులకు రూ. 3 రూపాయలకు మెస్ బిల్లులు పెంచాలి, హాస్టళ్ళ అభివృద్ధికి నిధులు కేటాయించాలి, ఎయిడెడ్ జూ.కళాశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని అన్నారు. యూనివర్శిటీలలో అధ్యాపక పోస్టులు, ఖాళీ విసి పోస్టులు భర్తీ చేయాలి. అర్హులైనవారందరికి తల్లికి వందనం పథకం రూ. 15 వేలు అందించాలి అని డిమాండ్ చేశారు. విద్యార్థులందరికి ఉచిత బస్ పాస్ అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మంగళగిరి కార్యదర్శి మున్నా, కమిటీ సభ్యులు నరేష్,సురేష్, భాష, బిలాల్ తదితర విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :** భారతీయ విద్యార్థి ఫౌండేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం మధ్యాహ్నం కాకుమాను, పెదనందిపాడు మండలాల్లో వివిధ స్కూల్స్, కాలేజీలు ఉపాధ్యాయులకు, లెక్చరర్లకు గ్రీటింగ్ కార్డు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు ఎస్ఎఫ్ఐ నాయకులు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ ఎఫ్ ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు అనిల్ కుమార్, అభిలాష్ లు మాట్లాడుతూ ప్రపంచంలో ఎన్ని వృత్తులు ఉన్న వారి అందరినీ తయారు చేసే వృత్తి ఉపాధ్యాయ వృత్తి అందుకే ఆ వృత్తి అంటే మాకు ఎంతో గౌరవంతో గ్రీటింగ్ కార్డును ఉపాధ్యాయులకు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేసినట్లు వారు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన జాతీయ విద్యా విధానం, భవిష్యత్తులో ఉపాధ్యాయులు చరిత్రలో చెప్పుకునే రోజులు రాబోతున్నాయని తెలిపారు. ఎన్ ఈ పి వ్యతిరేకిస్తేనే భవిష్యత్తులో ఉపాధ్యాయ వృత్తి ఉంటుందని లేకపోతే కనుమరుగైపోయే ప్రమాదం ఉంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రదీప్, శ్యామ్, భాగ్యరాజు ,తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు



**తెనాలి, మేజర్ న్యూస్ :** మండలం కొలకలూరు గ్రామంలోని బీసీ కాలనీలో అబ్బయ్య అబ్బమ్మ పేరంటాల గౌడ సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలను అతి వైభవంగా నిర్వహిస్తున్నారు. గురువారం 9వ రోజు స్వామివారి ఊరేగింపు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి తెనాలి తెలుగుదేశం పార్టీ నాయకులు ఉమ్మడి గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ బీసీ కాలనీలో ఉన్నవాళ్ళందరూ వాళ్ళందరూ ఎంతో సామరస్యంగా ఉత్సవాల నిర్వహించుకుంటూ ఆదర్శంగా నిలవడం ముచ్చటగా ఉందన్నారు. అనంతరం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద్ అన్న ప్రారంభించారు. కార్యక్రమంలో నిర్వాహకులు పంది నారాయణ పెద్దబాబు వేముల సుమంత్ పంది నరేష్ హరికృష్ణ ధర్మారావు పంది శ్రీనివాస్ బత్తిన నరసింహారావు పంది ప్రసాద్ ఎస్ కే అజీజ్ ఎస్ కే జిలాని గ్రామ తెలుగుదేశంపార్టీ, జనసేన, బిజెపి నాయకులు, పాల్గొన్నారు

## స్వచ్ఛ ఆంధ్ర మిషన్ డైరెక్టర్ భూలక్ష్మికి అభినందనలు



**మంగళగిరి, మేజర్ న్యూస్ :**

ఇటీవల రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర మిషన్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన ఆరుద్ర భూలక్ష్మిని పార్క్ రోడ్డు యాదవపాలెంలో ఆమె కార్యాలయంలో టీడీపీ పట్టణ బీసీ సెల్ ఆధ్వర్యంలో గురువారం టీడీపీ బీసీ నాయకులు కలసి అభినందించారు. రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్, నాయకులు భూలక్ష్మిని శాలువాతో సత్కరించి బోకే అందజేశారు. అనంతరం యాదవ్ మాట్లాడారు. నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలుగా భూలక్ష్మి మహిళలను సమన్వయం చేస్తూ పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమంలో ముందంజలో ఉండి, పార్టీలో మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. మంత్రి నారా లోకేష్ ను ఆదర్శంగా తీసుకొని పదవికి వన్నె తెచ్చే విధంగా పనిచేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు గౌడ్, గుంటూరు పార్లమెంటు పద్మశాలి సాధికార సమితి కార్యదర్శి జొన్నాదుల బాలకృష్ణ, టీడీపీ బీసీ నాయకులు రుద్రు కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, మురళి, దానబోయిన రామారావు, తన్నీరు కృష్ణబాబు, ఓడిశా నరేష్, కలవకొల్లు వీర రాఘవులు, కొత్త శ్రీను పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు సన్మానం

**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :**

ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఎంతో ఓర్పుతో విద్యబుద్ధులు నేర్పిస్తూ వారి విద్యభివృద్ధికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులుకు సన్మానం చేశారు మండల విద్యా శాఖ అధికారులు. గురువారం మధ్యాహ్నం పెదనందిపాడులోని మండల విద్యా వనరుల కేంద్రం వద్ద ఉన్న ప్రత్యేక అవసరాలు గల పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులను ఏం ఈ వో లు కెనడీ, జాకబ్ లు శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఐఈడి ఎస్ ఎస్ శ్రీరామ్, దీప్తిలక, ఐ ఈ ఆర్ టి ఉపాధ్యాయులు కె వి ఎస్ పూర్ణచంద్రరావు, సురభి, పరిమళ లను ఏం ఈ వో లు సత్కరించారు.



# ఎన్ఐఆర్ఎఫ్‌లో విజ్ఞాన్స్ యూనివర్సిటీకు 70వ ర్యాంకు

**నేటిదినపత్రిక సూర్య, పల్నాడు /గుంటూరు బ్యూరో :** కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ( ఎంహెచ్ఆర్‌డీ) గురువారం విడుదల చేసిన 2025వ సంవత్సరం ఉన్నతస్థాయి విద్యాసంస్థల ఎన్ఐఆర్ఎఫ్ (నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్) ర్యాంకులలో విజ్ఞాన్స్ యూనివర్సిటీకు జాతీయస్థాయిలో 70వ ర్యాంకు లభించిందని యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాల్లో విజ్ఞాన్స్ యూనివర్సిటీకు 70వ ర్యాంకు లభించిందన్నారు. అదే విధంగా ఇంజినీరింగ్ విభాగంలో కూడా 80వ ర్యాంకు సాధించినట్లు తెలియజేసారు. టీచింగ్ లెర్నింగ్ రిసోర్సెస్, రీసెర్చ్ అండ్ ప్రొఫెషనల్ ప్రాక్టీస్, గ్రాడ్యుయేషన్ ఔట్‌కమ్స్, ఔట్‌రీచ్ అండ్ ఇంక్లూజివిటీ, పీఆర్ పర్‌సెప్షన్ కేటగిరీల్లో విజ్ఞాన్స్ యూనివర్సిటీ పనితీరును కేంద్రం పరిశీలించి 100 పాయింట్ల స్కోర్ ప్రామాణికంగా ఈ ర్యాంకులను కేటాయించిందన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీకు ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకు లభించడం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రైవేట్ ఏజెన్సీల నుంచి గ్రాంట్లు అందుతాయన్నారు. విజ్ఞాన్‌కు ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకు లభించడం వల్ల ప్రముఖ బహుళ జాతి కంపెనీలు వర్సిటీ విద్యార్థులకు ఎక్కువ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తాయన్నారు. విజ్ఞాన్ విశ్వవిద్యాలయం సమాజంలోని అన్ని రంగాల నుంచి వచ్చిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు విద్యార్థుల భవిష్యత్తు కోసం వినూత్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడం, పరిశోధనలను ప్రోత్సహించడం వల్లే జాతీయ స్థాయిలో మెరుగైన ర్యాంకును సాధించామన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఈ ర్యాంకును సాధించడానికి ముఖ్య కారణం వర్సిటీ ఫ్యాకల్టీ, రీసెర్చ్ స్కాలర్స్, స్టూడెంట్స్ నేనని పేర్కొన్నారు. యూనివర్సిటీలో పరిశోధనలను ప్రోత్సహించడానికి దేశంలోని ప్రముఖ రీసెర్చ్ ఆర్గనైజేషన్ సంస్థలతో అవగాహన ఒప్పందాలను కూడా ఏర్పరుచుకున్నామన్నారు. ఎన్ఐఆర్ఎఫ్‌లో ఉత్తమ ర్యాంకు సాధించడానికి కృషి చేసిన ఐక్యూఏసీ టీంను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, వైస్ చాన్స్‌లర్, కల్నల్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు ప్రత్యేకంగా అభినందించారు.



# నరసరావుపేట మున్సిపాలిటీకి ఆగ్రోస్ పరికరాల ఇవ్వండి

**– ఆగ్రోస్ కార్పొరేషన్ చైర్మన్ ని కలిసిన ఎమ్మెల్యే**

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట శాసనసభ సభ్యుడు డాక్టర్ చదలవాడ అరవింద బాబు గురువారం తాడేపల్లిలోని ఏపీ ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మాలపాటి సుబ్బనాయుడును కలిశారు. నరసరావుపేట మున్సిపాలిటీలోని పార్కులు మరియు డివైడర్ల సమర్థవంతమైన నిర్వహణ కోసం గడ్డి కట్టర్లు, చెట్ల కోత యంత్రాలు, ఆగరింగ్ యంత్రాలు, మొక్కల కత్తెరలు వంటి అవసరమైన పరికరాలను ఉచితంగా సరఫరా చేయాలని కోరారు. నరసరావుపేట మున్సిపాలిటీలో 6 పార్కులు మరియు 5 కిలోమీటర్ల పొడవున్న డివైడర్లు ఉన్నాయని, అయితే సరిపడా పరికరాలు లేకపోవడంతో వీటి నిర్వహణలో సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. మున్సిపాలిటీకి 15 గడ్డి కట్టర్లు, 15 చెట్ల కోత యంత్రాలు, 5 ఆగరింగ్ యంత్రాలు, మొక్కల కత్తెరలు (పెద్ద మరియు చిన్నవి) అవసరమని వివరించారు. ఈ పరికరాల సరఫరాతో పార్కులు మరియు డివైడర్లను సమర్థవంతంగా నిర్వహించడం సాధ్యమై, నివాసితులకు శుభ్రమైన, పచ్చని వాతావరణం అందించవచ్చని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నరసరావుపేట మున్సిపాలిటీలోని పార్కులు మరియు డివైడర్ల సౌందర్యీకరణ, నిర్వహణ కోసం ఏపీ ఆగ్రోస్ సహకారం చాలా కీలకం. ఈ పరికరాలు అందితే, మున్సిపాలిటీ సిబ్బంది తమ విధులను మరింత సమర్థవంతంగా నిర్వహించి, ప్రజలకు మెరుగైన సౌకర్యాలను అందించగలరు," అని అన్నారు. ఏపీ ఆగ్రోస్ చైర్మన్ మాలపాటి సుబ్బనాయుడు ఈ అభ్యర్థనను సానుకూలంగా పరిశీలిస్తామని, త్వరలోనే అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు .



# ఎస్.ఎస్.వి.ఇంటర్నేషనల్ స్కూల్ లో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

**గుంటూరు, విద్య మేజర్ న్యూస్ :** ఏ కొద్దిమంది పండితులకు పరిమితమైన గ్రాంథిక భాషను వ్యవహారికా భాష ప్రాధాన్యతను గుర్తించి దానిని ప్రజల భాషగా మార్చేందుకు విశేషంగా కృషి చేసిన గిడుగు రామ్మూర్తి ఆధునిక తెలుగు భాషా ఉద్యమ పితామహుడు అని ప్రముఖ తెలుగు సాహితీ కీర్తి భక్తరామదాసు 10వ తరం వారసులు కంచర్ల శ్రీనివాసరావు పేర్కొన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఎస్.ఎస్ వి. ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో స్కూల్ ప్రాంగణంలో ఘనంగా జరిపారు. తొలుత గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూల మాలలు, జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కంచర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ మార్పును ఆపలేనప్పటికీ మాతృభాషను కాపాడేందుకు అన్ని రకాల అన్వేషణలు, కృషి జరగాలని చెప్పారు. విద్యార్థి దశలో మాతృభాషను అభ్యసించడం తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు ప్రోత్సహించటం ద్వారా వారిలో మనోవికాసం కలిగి ఇతర భాషలతో పాటు ప్రపంచ జ్ఞానాన్ని అందిపుచ్చుకుంటారని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అంతరించిపోతున్న భాషల్లో తెలుగు ఒకటి ఉండటం బాధాకరమని దానిని తల్లిలా కాపాడుకునే బాధ్యత వర్తమాన సమాజంపై, విద్యాసంస్థలపై మాత్రమే ఉన్నదన్నారు. తెలుగు భాష మరియు తెలుగు జాతి యొక్క సంస్కృతిని భవిష్యత్ తరాలకు తెలియజేసే విధంగా ప్రత్యేక కృషి చేస్తున్న ఎస్.ఎస్.వి ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యాన్ని ముఖ్య అతిథి కంచర్ల శ్రీనివాసరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు కవిత్వ రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్.ఎస్.వి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రసన్న రాణి జాయ్, మేనేజర్ మనోహర్ రెడ్డి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో క్రిటికల్ కేర్ విభాగం నిర్మాణ

**నరసరావుపేట మేజర్ న్యూస్ :**

నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు గురువారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై సత్య కుమార్ యాదవ్‌ను తన క్యాంపు కార్యాలయంలో కలిశారు. నరసరావుపేట ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో నూతనంగా నిర్మించనున్న క్రిటికల్ కేర్ విభాగం శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని మంత్రిని ఆహ్వానించారు. అలాగే, ఈ ఆసుపత్రిలో వైద్య సేవలను మెరుగుపరచడానికి అవసరమైన వైద్య పరికరాలను సమకూర్చాలని కోరారు. ఈ క్రిటికల్ కేర్ విభాగం నిర్మాణానికి సుమారు 30 కోట్ల రూపాయలతో ప్రణాళిక రూపొందించారు. ఇందులో 18 కోట్ల రూపాయలతో భవన నిర్మాణం కోసం టెండర్లు పిలిచి, కాంట్రాక్టర్ ఎంపిక ప్రక్రియ కూడా పూర్తయింది. ఈ విభాగంలో 75 పడకల సామర్థ్యంతో అత్యాధునిక వైద్య సదుపాయాలను ఏర్పాటు చేయనున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థనకు సానుకూలంగా స్పందించిన మంత్రి సత్య కుమార్ యాదవ్, క్రిటికల్ కేర్ విభాగం శంకుస్థాపన కార్యక్రమానికి హాజరవుతానని హామీ ఇచ్చారు. అలాగే, ఆసుపత్రిలో వైద్య పరికరాల సమకూర్పునకు అవసరమైన నిధులను విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఉమ్మడి కూటమి నాయకులు కూడా పాల్గొన్నారు. ఈ క్రిటికల్ కేర్ విభాగం పూర్తయితే, నరసరావుపేట ప్రాంత ప్రజలకు అత్యవసర వైద్య సేవలు మరింత సమర్థవంతంగా అందుబాటులోకి వస్తాయని అంచనా వేస్తున్నారు.



# సిద్ధి బాల గణపతి అన్నదానం





**మంగళగిరి, మేజర్ న్యూస్ :**

నగరంలోని ఇందిరానగర్ కృష్ణ బలిజ కళ్యాణ మండపంలో వినాయక చవితిని పురస్కరించుకొని సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిద్ధి బాల గణపతి విగ్రహం వద్ద గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర పద్మశాలీ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, టీటీడీ ట్రస్ట్ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకి దేవి హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సుమారు రెండువేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నందం, తమ్మిశెట్టి మాట్లాడారు. కమిటీ గత 28 సంవత్సరాల నుంచి దాతల సహకారంతో గణపతి మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తూ, అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పడవల మహేష్, దామర్ల రాజు, అన్నం నాగబాబు, వాకా మాధవరావు, జొన్నాదుల రామాంజనేయులు, నరసింహారావు, కారంపూడి అంకమ్మరావు, ఆకురాతి నాగేంద్రం, కమిటీ ప్రతినిధులు తుపాకుల సాంబశివరావు, కోలా వాసుదేవ నాయనార్, అన్నం ఆది నారాయణ, నాయుడు సుబ్బారావు, కోలా శ్రీనివాసరావు, శ్యామ్ పాల్గొన్నారు.

# యూరియా సరఫరా సమస్యలపై కంట్రోల్ రూం ఏర్పాటు

**– 8332066633 నెంబరుకు డయల్ చేయండి**

**– జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు**



**నరసరావుపేట మేజర్ న్యూస్ :**

జిల్లాలో యూరియా సరఫరా మెరుగుపరిచేందుకు వ్యవసాయ శాఖ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు వెల్లడించారు యూరియా సరఫరాలో సమస్యలు, అక్రమాలను 8332066633 డయల్ చేయడం ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

# దుర్గి మండలంలో యూరియా ఎరువుల సమృద్ధి నిల్వలు



**దుర్గి మేజర్ న్యూస్ :**

పల్నాడు జిల్లా దుర్గి మండల వ్యవసాయ అధికారి వై. అమిర్ రెడ్డి స్వయంగా పరిశీలించి ధృవీకరించిన సమాచారం ప్రకారం, మండలంలోని రైతులకు అవసరమైన యూరియా ఎరువుల సరఫరా సమృద్ధిగా అందుబాటులో ఉంది. గురువారం నాటికి మండలంలోని ఎరువుల షాపులలో 108 టన్నులు, రైతు సేవా కేంద్రాలలో 71.55 టన్నులు యూరియా ఎరువులు నిల్వలో ఉన్నాయని ఆయన తెలిపారు. మొత్తం 179.55 టన్నుల యూరియా స్టాక్ ప్రస్తుతం అందుబాటులో ఉండటంతో, రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన ఎరువులను సంబంధిత కేంద్రాల ద్వారా సకాలంలో పొందవచ్చని స్పష్టం చేశారు.

# వేల్పూరులో భారీ అన్నదానం

**శావల్యాపురం మేజర్ న్యూస్ :** మండలంలోని వేల్పూర్ గ్రామంలో గల కళామందిర్ సెంటర్లో ఏర్పాటుచేసిన 24వ వార్షికోత్సవ వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రతి సంవత్సరాల మాదిరిగానే వినాయక చవితి అనంతరం నిమజ్జనానికి ముందుగా నిర్వహించే లడ్డు వేలంపాట లక్షా 99 వేలకు యాదవ యూత్ కైసం చేసుకోగా గ్రామంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ నిర్వాహకులు ఏర్పాటు చేశారు. అన్న దాన కార్యక్రమంలో గ్రామంలోని ప్రతి ఒక్కరు పాల్గొని ప్రసాదాలు స్వీకరించగా, పండుగ వాతావరణంలో వేలంపాటి సాగింది. కార్యక్రమంలో గ్రామ పెద్దలు కమిటీ నిర్వాహకులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# స్వర్ణాంధ్ర నగర్ లో "మిషన్ శక్తి"



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :**

పెదపలకలూరు స్వర్ణాంధ్ర నగర్ మిషన్ శక్తి కార్యక్రమం గురువారం జరిగింది . ఈ కార్యక్రమంకు సంబంధించి ఈనెల 2 నుండి పది రోజులు స్పెషల్ క్యాంపెయిన్ ప్రోగ్రాం జరుగుతున్నాయి. కార్యక్రమంలో భాగంగా ఈరోజు పెదపలకలూరు స్వర్ణాంధ్ర నగర్ మున్సిపల్ పాఠశాలలో జెండర్ సెన్సిటైజేషన్ అంటే ఏమిటి లింగాలపై సరైన అవగాహన కల్పించడం, మహిళా పురుషులు సమాన హక్కుల గురించి, చైల్డ్ రైట్స్ కమిటీ స్టేట్ కోఆర్డినేటర్ వెంకట్ మాట్లాడారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి, అంగన్వాడి కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చంద్రగ్రహణం నేపథ్యంలో ఆదివారం శివాలయంలో దర్శనములు నిలిపివేత

**పెద్దకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకాని శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానం ఆదివారం చంద్ర గ్రహణం సందర్భంగా మధ్యాహ్నం శ్రీ స్వామి వారి మహా నివేదన అనంతరం ఆలయ కవాటబంధనం(తలుపులు మూయుట) జరుగునని, ఆదివారం మధ్యాహ్నం రాహుకాలం నందు నిర్వహించు రాహు కేతు పూజలు కూడా నిలుపుదల చేసినట్లు దేవస్థానం ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ తెలిపినారు. సోమవారం ఉదయం ఆలయ సంప్రోక్షణ అనంతరం గం. 7-30 నుండి భక్తులకు దర్శనములు, అభిషేకములు, ఇతర అన్నిసేవలు యదావిధిగా నిర్వహించబడునని తెలిపియున్నారు.

# వ్యవసాయ మార్కెట్ యార్డులో కర్నూల్ ఉల్లిపాయ అమ్మకాలు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట వ్యవసాయ మార్కెట్ శాఖ ఆధ్వర్యంలో ఉల్లిపాయ విక్రయ కేంద్రాన్ని యాడ్ చైర్మన్ పోనాటి శ్రీనివాసరావు, జిల్లా అధికారి ఉపేంద్ర చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా పోనాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ, కర్నూల్ జిల్లా ఉల్లి రైతులను ఆదుకునే నిమిత్తం ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నరసరావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉల్లిపాయ అమ్మకాలు జరుగుతున్నాయని తెలిపారు. మార్కెట్లో ఉల్లిపాయలు తక్కువ ధరలకు అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

# రైతు శాస్త్రవేత్తలకు నాలుగేళ్ల శిక్షణ కార్యక్రమం

**– జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ కె. అమల కుమారి**




**నరసరావుపేట మేజర్ న్యూస్ :**

పల్నాడు జిల్లాలో రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో, ఇండో-జర్మన్ గ్లోబల్ అకాడమీ ఫర్ ఆగ్రోఎకాలజీ రీసెర్చ్ అండ్ లెర్నింగ్ అనుసంధానంతో రైతు శాస్త్రవేత్తలకు నాలుగేళ్ల శిక్షణ కార్యక్రమం నరసరావుపేటలోని బృందావన్ మీటింగ్ హాల్లో ప్రారంభమైంది జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ కె. అమల కుమారి ఆన్-ఫీల్డ్ మరియు సాఫ్ట్ స్కిల్స్ అంశాలపై చర్చిస్తూ, జిల్లాలో అమలవుతున్న ఏటీఎం మోడల్, డ్రాట్ ప్రూఫ్ మోడల్ వంటి ప్రకృతి వ్యవసాయ పద్ధతుల విజయాలను వివరించారు ఈ కార్యక్రమంలో డిపిపి భవనిరాజు, విజయలక్ష్మి, శ్రీనివాస్, రఘు తేజ, కరిమున్నిసా, టీపీపీ శ్రీకాంత్, నీతూ ప్రవళిక, భరద్వాజ్ శిక్షకులుగా పాల్గొన్నారు.

# సత్తెనపల్లిలో ఎరువులు, పురుగుమందుల దుకాణాలు తనిఖీ





**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** పట్టణంలో ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో ఏడిఏ రవి కుమార్ గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించామన్నారు. పట్టణంలోని తిరుమల ఫెర్టిలైజర్స్, శ్రీ వెంకటేశ్వర రైతు సేవ కేంద్రం, సురేష్ ఎంటర్ప్రైజెస్, గణేష్ ట్రేడర్స్, పలు పురుగుమందు షాపులలో తనిఖీ చేసామని తెలిపారు. రైతులకు ఎరువులు, పురుగు మందులు నాణ్యమైనవి అందించాలని, ఎమ్మార్పీ రేట్లకే అమ్మాలని సూచించామన్నారు. ఈ తనిఖీల్లో పురుగుమందులు స్టాక్లు సరిగా ఉన్నాయి లేదా ఎరువులు రైతులకు అమ్మినవి వేలిముద్రలు వేసి స్టాకు కరెక్ట్ మెయింటెన్ చేస్తున్నారా లేదా, బిల్లులు లేకుండా స్టాకు తెచ్చారా పలు వాటి మీద తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ తో పాటు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**తెనాలి, మేజర్ న్యూస్ :**

పేదల ఆరోగ్య పరిరక్షణకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగకరంగా ఉందని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో గురువారం ఆయన సీకి రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందించారు. నియోజకవర్గంలో 15 మంది లబ్ధిదారులకు రూ. 10 లక్షల చెక్కులను అందించారు. కూటమి ప్రభుత్వం లక్షలాది మంది పేదలకు వైద్యం కోసం ఆర్థిక సహాయం అందిస్తూ భరోసాగా నిలుస్తున్నదని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఖుద్దూస్, అశోక వర్ధన్, పలువురు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# నరసరావుపేట నియోజకవర్గంలో గ్రామీణ రోడ్ల నిర్మాణానికి నిధులు ఇవ్వండి

**– ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే**



**నరసరావుపేట మేజర్ న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం మరియు పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌ను నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు గురువారం తన క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సమావేశంలో నరసరావుపేట నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల దుస్థితి గురించి చర్చించారు. ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు, నియోజకవర్గంలోని గ్రామీణ రోడ్ల నిర్మాణం మరియు మరమ్మతుల కోసం పంచాయతీరాజ్ శాఖ నుంచి సుమారు 50 కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని మంత్రి పవన్ కళ్యాణ్‌ను కోరారు. అలాగే, ప్రముఖ పుణ్యక్షేత్రమైన కోటప్పకొండ గిరి ప్రదర్శన రోడ్డు నిర్మాణానికి పంచాయతీరాజ్ శాఖ నిధులతో అనుమతులు ఇవ్వాలని విన్నవించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, నరసరావుపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే, త్వరలో కోటప్ప కొండలోని త్రికోటేశ్వర స్వామిని దర్శించుకోనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు కుటుంబ సభ్యుల యోగక్షేమాలను పవన్ కళ్యాణ్ అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా, ఎమ్మెల్యే సతీమణి యోగక్షేమాల గురించి ప్రత్యేకంగా విచారించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రొంపిచర్ల మండల ప్రధాన కార్యదర్శి గాడిపర్తి సురేష్‌తో పాటు ఉమ్మడి కూటమి నేతలు పాల్గొన్నారు. నరసరావుపేట నియోజకవర్గంలో గ్రామీణ రోడ్ల అభివృద్ధికి నిధుల కేటాయింపు జరిగితే, స్థానిక ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

# బాల బాలికలకు సమాన గౌరవం కల్పించాలి

**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :**
సమాజంలో బాల బాలికలకు, స్త్రీ పురుషులకు సమాన గౌరవం కల్పించడం ద్వారా అందరికి సమాన గౌరవం కల్పించవచ్చని ఐసీడిఎస్ సీడీపీఓ జి విజయలక్ష్మి అన్నారు. గురువారం మధ్యాహ్నం పెదనందిపాడు మండల పరిధిలోని వరగాని అంగన్వాడీ కేంద్రం లో సబ్ సెంటర్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న సీడీపీఓ విజయలక్ష్మి మాట్లాడుతూ లింగ ఆధారంగా జరిగే వివక్షను తగ్గించడం, వారికి సమానమైన గౌరవం కల్పించడం ద్వారా జరిగే ప్రయోజనాల గురుంచి గ్రామస్తులకు వివరించారు. అమ్మాయిలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహాలు చేయాలని, బాల్య వివాహాలు చేయడం ద్వారా జరిగే అనర్థాల గురుంచి వివరించారు. అమ్మాయిలు అన్ని రంగాలలో సమాన అవకాశాలు పొందాలని, వారిని శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా పురుషులతో సమానంగా గౌరవం ఇవ్వాలని అప్పుడే దేశ బ్యవిష్యత్ బాగుంటుందని ఆమె తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ఐసీడీస్ సూపర్ వైజర్ ఎండీ జరీనా, ఏం ఎల్ హెచ్ పి బి లావణ్య, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




జనం కోసమే
నేటి దినపత్రిక
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు.
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత
శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని
ముఖులిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా
మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని
ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం..

టి.బాలు
బ్రాంచ్ మేనేజర్,
సెల్: 9440747307

ఎన్.లక్ష్మీనారాయణ
రీజనల్ మేనేజర్
సెల్: 6301107116

విలేఖరులు కావలెను..

వినుకొండ : శావల్యాపురం, నూజెండ్ల
నరసరావుపేట : రొంపిచర్ల, నరసరావుపేట రూరల్
పెదకూరపాడు : బెల్లంకొండ, క్రోసూరు, అచ్చంపేట, అమరావతి
సత్తెనపల్లి : నకరికల్లు
తెనాలి : తెనాలి రూరల్, కొల్లిపర
ప్రత్తిపాడు : పెదనందిపాడు, కాకుమాను, వట్టిచెరుకూరు
మంగళగిరి : తాడేపల్లి, మంగళగిరి

# పేద కొండూరు గ్రామంలో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు



**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని పెద కొండూరు గ్రామంలో వినాయక చవితి. ఉత్సవాల ని పురస్కరించుకుని శ్రీ మహాగణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు . అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .తొమ్మిది రోజులు పాటు స్వామివారికి ప్రత్యేక పూజ్య కార్యక్రమాలు నిర్వహించి 10వ రోజు నిమజ్జన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమం లో కే. సంనేని శ్రీ అనిత ,ఉన్న ఝాన్సీ, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు చెంతకే యూరియా పంపిణీకి సిద్ధం



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :**
దుగ్గిరాల. మండల పరిధిలోని రైతు సేవ కేంద్రాల పరిధిలో రైతు చెంతకే యూరియాను అందించేందుకు గ్రామ సభలు నిర్వహిస్తున్నామన్నారు. సభలకు మండల వ్యవసాయ అధికారి ఆర్ విజయబాబు పాల్గొని మాట్లాడుతూ దుగ్గిరాల మండలంలో 1243. మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. రాబోవు రోజులలో పూర్తిస్థాయిలో ప్రతి ఒక్కరైతుకు యూరియా అందేలా రైతుల జాబితా తయారుచేసి ,రైతు సేవ కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా వ్యవసాయ శాఖ సిబ్బంది పర్యవేక్షణలో పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టబోతున్నట్లు తెలియజేశారు. రైతులు ఆందోళన చెందకుండా రైతు సేవా కేంద్రాల వద్ద యూరియా పొందవచ్చునని విజయబాబు తెలియజేశారు.

# శ్రీ పూజిత స్కూలులో ఘనంగా జరిగిన 'గురుపూజ మహోత్సవం'




**గుంటూరు, విద్య మేజర్ న్యూస్ :** గుంటూరు పట్టాభిపురం మెయిన్ రోడ్డు లోని శ్రీపూజిత స్కూలులో 4 వ తేదీన ముందస్తుగా 'గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రాంగణం ఆ రోజంతా ఉత్సాహభరితంగా, పండుగ వాతావరణంలో నిండిపోయింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కంచెర్ల పద్మావతి ఉపాధ్యాయుల ప్రాముఖ్యతను వివరించారు. "టీచర్స్ అనేవారు జ్ఞాన దీపికలు. సమాజాన్ని మలచే శక్తి గురువులదే. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడమే కాకుండా, సమాజాన్ని మంచి దిశలో నడిపించే బాధ్యత టీచర్స్" అని ఆమె తెలియజేశారు. ఈ వేడుకలలో భాగంగా సీనియర్ టీచర్ సత్యవతి ని ఘనంగా సన్మానించారు. విద్యా రంగంలో ఆమె చూపిస్తున్న కృషి, క్రమశిక్షణ, విద్యార్థుల పట్ల చూపుతున్న అంకితభావాన్ని పద్మావతి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ముఖ్యంగా స్కూల్ లో జరిగే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో సత్యవతి చిన్న పిల్ల మాదిరిగా మారిపోయి చురుకుదనంతో పాల్గొని అందరిలోనూ ఉత్సాహం, స్ఫూర్తిని నింపుతారని పద్మావతి కొనియాడారు. అదే విధంగా, సీనియర్ అకౌంటెంట్ రమాదేవి ని సన్మానిస్తూ, ఆమె నిజాయితీ, పనిపట్ల అంకితభావం, అలాంటి సిబ్బంది ఉండటం పాఠశాల అదృష్టం" అని ప్రిన్సిపాల్ కొనియాడారు. తరువాత ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య సరదాగా ఆటల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు తమ టీచర్స్ కోసం ప్రత్యేకంగా పాటలు, స్కిట్లు ప్రదర్శించారు. మొత్తం స్కూల్ వాతావరణం ఉత్సాహభరితంగా మారింది. వేడుకల ముగింపులో టీచర్స్ అందరికీ ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. అనంతరం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# బాలికోన్నత పాఠశాలలో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు






**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంలోని జిల్లా పరిషత్ బాలికో అన్నత పాఠశాలలో గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని. గురువారం పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్. శోభా దేవి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థు నులు ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించి బహుమతులను అందజేశారు. గ్రామానికి చెందిన పద్మస్ ఫౌండేషన్ అధ్యక్షులు చుండూరు భాస్కరరావు సహకారంతో విద్యార్థులకునిర్వహించిన వివిధ రకాల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. తదుపరి పాఠశాలలో ఉన్న నైట్ వాచ్మెన్, ఆయమ్మలకు బహుమతులను అందజేశారు. విద్యార్థులకు భగవద్గీత రామాయణం మహాభారతం కథలు సంస్కృతి సాంప్రదాయాలు తదితర వాటిని బోధించిన పసుపులేటి గణేష్ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థునులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థు నులు వివిధ రకాల గీతాలను ఆలపించారు.

# భూ వివాదాల పరిష్కారానికే నక్ష సర్వే కార్యక్రమం

**– నక్ష సర్వేపై అపోహలొద్దు**
**– నగర కమిషనర్ అలీం బాషా**

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** కార్పోరేషన్ పరిధిలో భూ వివాదాల పరిష్కారానికి నక్ష (నేషనల్ జియో స్పేషియల్ నాలెడ్జ్ బేస్డ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హాబిటేషన్స్) సర్వే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నగర కమిషనర్ అలీం బాషా తెలిపారు. బుధవారం ఆయన నగరంలో జరుగుతున్న నక్ష సర్వేను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ అలీంబాషా మాట్లాడుతూ...నక్ష ప్రాజెక్టు కోసం కేంద్ర ప్రభుత్వం దేశంలోని 150 మున్సిపల్ కార్పోరేషన్ లను ఎంపిక చేసిందని, అందులో భాగంగా ఏపీలో 10 మున్సిపల్ కార్పోరేషన్ లు ఎంపిక కాగా వాటిలో ఒకటి మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ కూడా ఒకటన్నారు. మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో ఆస్తుల వివాదాలకు అవకాశం ఉండబోదని, భూ రికార్డుల డిజిటలైజేషన్‌తో పక్కాగా ప్రజలకు వారి వారి ఆస్తుల మీద హక్కు దక్కుతుందన్నారు. నక్ష సర్వేతో ఇక మీదట భూమి రికార్డులు పారదర్శకంగా అందరికీ అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో ముందుగా ప్రభుత్వ భూముల సర్వే చేపట్టడం జరిగిందన్నారు. నగర ప్రజలు నక్ష సర్వేపై అపోహలు పెట్టుకోవద్దని, మీ ఆస్తులను పక్కాగా డిజిటలైజేషన్ చేసి పట్టాలు ఇవ్వడానికే ఈ సర్వే జరుగుతుందన్నారు. నక్ష సర్వే అంటే ప్రజల ఆస్తుల డిజిటలైజేషన్ మాత్రమేనని, ఆస్తి పన్ను పెంచడానికో, ఆస్తులను లాక్కోవడానికో కాదన్నారు. సర్వే కోసం తమ వద్దకు వచ్చే సిబ్బందికి నగర ప్రజలు సహకరించాలని నగర కమిషనర్ అలీం బాషా కోరారు.



